జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం




సోమవారం 15 జూన్ 2026 పేజీలు : 16

# క్రాస్ రోడ్డు వద్ద గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్



జైపూర్ మండలంలోని ఇందారం క్రాస్ రోడ్డు వద్ద గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 145 గ్రాముల గంజాయి, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు వెల్లడించారు. నమ్మదగిన సమాచారం మేరకు జైపూర్ సీఐ నవీన్ ఆదేశాలపై ఎస్ఐ భూమేష్ పోలీసు సిబ్బందితో కలిసి ఇందారం క్రాస్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు.

# ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో బూత్ స్థాయి ప్రతినిధులు కీలక పాత్ర పోషించాలి



ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో బూత్ స్థాయి ప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికాశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వేంపల్లి పద్మావతి గార్డెన్‌లో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మరియు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై బూత్ స్థాయి ప్రతినిధులకు అవగాహన శిక్షణ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

# డాక్టర్ బి. జనక్ ప్రసాద్ నిర్విరామ కృషి ఫలితం






# నిజంగా మునీరే... నేటి తరానికి దిక్సూచి

కలం యోధుడి పుస్తక ఆవిష్కరణ సభలో ఘన నివాళులు కార్మికుల కష్టాలను కళ్లకు కట్టినట్లు చూపించిన మహోన్నత వ్యక్తి

తెలంగాణ ఉద్యమంలోనూ, కార్మిక ఉద్యమాల్లోనూ చెరగని ముద్ర వేసిన మునీర్

మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ప్రొఫెసర్ కోదండరాం ప్రశంసలు



## మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితుడికి కఠిన శిక్ష విధించాలి

**గజెల్లి వెంకటయ్య డిమాండ్**



**మంచిర్యాల, 13, జూన్ (ప్రజాజ్యోతి):** ఖమ్మం జిల్లా రూరల్ మండలం తల్లంపాడు గ్రామంలో రజక సామాజిక వర్గానికి చెందిన మైనర్ బాలికపై జరిగిన అత్యాచార ఘటన అత్యంత దారుణమైనదని, బాధిత కుటుంబానికి తక్షణ న్యాయం చేయడంతో పాటు నిందితుడికి కఠిన శిక్ష విధించాలని మంచిర్యాల జిల్లా బీసీ సంఘాల జేఏసీ, తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, సమాజంలో రోజురోజుకు మహిళలు, బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. నిరుపేద రజక కుటుంబానికి చెందిన మైనర్ బాలికపై అమానుషంగా ప్రవర్తించిన నిందితుడిని చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షించాలని కోరారు. ఇటువంటి కామాంధులకు సమాజంలో స్థానం లేదని, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారించి త్వరితగతిన తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలని గజెల్లి వెంకటయ్య అన్నారు. అలాగే బాధిత కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, నివాస గృహం మంజూరు చేసి అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిందితుడి వెనుక ఎంతటి రాజకీయ లేదా ఇతర ప్రభావశీలులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు ప్రజాసంఘాలు, బీసీ సంఘాలు తమ పోరాటాన్ని కొనసాగిస్తాయని గజెల్లి వెంకటయ్య స్పష్టం చేశారు. మహిళలు, బాలికల భద్రతకు ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రక్తదాన సేవలకు పంతుల నాయక్‌కు గవర్నర్ పురస్కారం




**జైపూర్ జూన్ 14: ప్రజా జ్యోతి** ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రాజ్‌భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఈ అండ్ ఎం) డి. పంతుల నాయక్‌కు ఇన్‌స్టిట్యూషనల్ హయ్యెస్ట్ బ్లడ్ డోనర్స్ మోటివేటర్--2026 అవార్డు లభించింది. తెలంగాణ గవర్నర్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు శివ ప్రతాప్ శుక్ల చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. గత పదేళ్లుగా ఎస్‌టీపీపీలో భారీ స్థాయిలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ వందలాది మందిని రక్తదానానికి ప్రోత్సహిస్తున్న పంతుల నాయక్ సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు.

# సింగరేణిలో అవినీతి ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలి

**టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి**

**రాష్ట్ర డిప్యూటీ సీఎంకు లేఖ**



**మంచిర్యాల, 14,జూన్ (ప్రజాజ్యోతి):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్ సి సి ఎల్ )లో చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వస్తున్న ఆర్థిక అక్రమాలపై సమగ్ర, నిష్పాక్షిక విచారణ జరిపించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కోరారు. ఈ మేరకు ఆయన ఉప ముఖ్యమంత్రికి లేఖ రాశారు. గత ఎనిమిది నెలలుగా నియామకాల కోసం ఎదురుచూస్తున్న కారుణ్య ఉద్యోగ అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించడంలో ఉప ముఖ్యమంత్రి తీసుకున్న చొరవకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సింగరేణికి సంబంధించిన పలు అంశాలను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పేలుడు పదార్థాల కొనుగోలు టెండర్లలో సుమారు 30 శాతం అధిక ధరలకు కోటేషన్లు ఆమోదించినట్లు ఆరోపణలు ఉన్నాయని అ న్నారు. అలాగే సుమారు 40 లక్షల టన్నుల మేర నకిలీ బొగ్గు నిల్వలను చూపినట్లు సమాచారం ఉందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం--సింగరేణి సంయుక్త భాగస్వామ్యంతో నిర్మిస్తున్న 1x800 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టులోనూ సుమారు 25 శాతం అధిక ధరలకు కోటేషన్లు ఆమోదించి నట్లు ఆరోపణలు ఉన్నాయని, ఈ ఆరోపణలు నిజమైతే సింగరేణికి భారీ ఆర్థిక నష్టం వాటిల్లే అవకాశం ఉందని, ప్రజాధనం పరిరక్షణ, పారదర్శకత, జవాబు దారీతనం కోసం వీటిపై పూర్తిస్థాయి విచారణ అవసరమని మిరియాల రాజిరెడ్డి అన్నారు. రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) లేదా ఇతర సమర్థ దర్యాప్తు సంస్థల ద్వారా విచారణ చేపట్టాలని కోరారు. అవసరమైతే కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)తోనూ స్వతంత్ర విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. విచారణ ద్వారా వాస్తవాలు వెలుగులోకి రావడంతో పాటు బాధ్యులపై చర్యలు తీసుకోవడం, ప్రజాధనాన్ని కాపాడటం, సింగరేణి సంస్థ విశ్వసనీయతను పరిరక్షించ డం సాధ్యమవుతుందన్నారు. ఈ అంశంపై ప్రభుత్వం తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని మిరియాల రాజిరెడ్డి కోరారు.

# ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో బూత్ స్థాయి ప్రతినిధులు కీలక పాత్ర పోషించాలి



ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క





**మంచిర్యాల, 14, జూన్ (ప్రజాజ్యోతి):** ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో బూత్ స్థాయి ప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికాశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వేంపల్లి పద్మావతి గార్డెన్‌లో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మరియు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై బూత్ స్థాయి ప్రతినిధులకు అవగాహన శిక్షణ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను విజయవంతం చేయడంలో బూత్ స్థాయి ప్రతినిధుల పాత్ర అత్యంత కీలకమన్నారు. ప్రతి బూత్ స్థాయి ప్రతినిధి తమ పరిధిలోని ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో సేకరించి, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటు హక్కు పరిరక్షణతో పాటు ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి కార్యకర్తలు బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, పరిశీలకులుగా టీపీసీసీ జనరల్ సెక్రటరీ రహ్మత్ హుస్సేన్, మాస్టర్ ట్రైనర్ అవేజ్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ, జాతీయ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (ఇన్‌చార్జి) శ్రవణ్ రావు, మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి, మంచిర్యాల కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కార్పొరేటర్ తూముల నరేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ ప్రతినిధులు, బూత్ స్థాయి ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ బూత్ స్థాయి ప్రతినిధులకు పలు సూచనలు, మార్గదర్శకాలు అందించారు.

# వర్షాకాల వ్యాధుల నివారణకు ఆరోగ్యశాఖ అప్రమత్తం

**చౌపన్‌గూడ, వెల్గి ఆశ్రమ పాఠశాలల్లో స్పెషల్ డ్రైవ్**

**విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు**

**ఆసిఫాబాద్ జూన్ 14 ప్రజా జ్యోతి** వర్షాకాలంలో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టేందుకు వాంకిడి మండలంలోని చౌపన్‌గూడ, వెల్గి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో శుక్రవారం దోమల నివారణ మందు పిచికారీ కార్యక్రమం నిర్వహించారు. వాంకిడి ప్రభుత్వ ఆసుపత్రి ఆరోగ్య విస్తరణ అధికారి (హెచ్ఈఓ) రవిదాస్ ఆధ్వర్యంలో ఏసీఎం 5 శాతం దోమల నివారణ మందును పాఠశాల ప్రాంగణం, వసతి గృహాల పరిసరాల్లో పిచికారీ చేశారు. కార్యక్రమంలో చౌపన్‌గూడ ప్రధానోపాధ్యాయుడు మనోహర్, వెల్గి ప్రధానోపాధ్యాయుడు జగనాథ్ పాల్గొని చర్యలను పర్యవేక్షించారు. వసతి గృహ సిబ్బంది, వైద్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్త జంగుబాయి, వెల్గి కారోబారి భీంరావ్ తదితరులు పాల్గొని దోమల నిర్మూలన కార్యక్రమంలో సహకరించారు. ఈ సందర్భంగా హెచ్ఈఓ రవిదాస్ మాట్లాడుతూ, వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, బోదకాలు, మెదడువాపు వంటి వ్యాధులు




ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.

# నేడు ఆసిఫాబాద్‌కు కల్వకుంట్ల కవిత

**టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, జెండా ఆవిష్కరణ**

**ఫారెస్ట్ చెక్‌పోస్ట్ నుంచి భారీ ర్యాలీ**

**ఆసిఫాబాద్ జూన్ 14 ప్రజా జ్యోతి** తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత సోమవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి రానున్నారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కిర్మిల్ల వినోద్ తెలిపారు. సోమవారం ఉదయం 10:30 గంటలకు గుండి రోడ్డులో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం, పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కవిత పాల్గొంటారన్నారు. అంతకుముందు ఫారెస్ట్ చెక్‌పోస్ట్ నుంచి ప్రజా ర్యాలీ (రోడ్ షో) ప్రారంభమై గాంధీ చౌక్, వివేకానంద చౌక్, అంబేద్కర్ చౌక్ మీదుగా కొమురం భీం చౌక్ వరకు వెళ్తుందని తెలిపారు. మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి తిరిగి ర్యాలీగా పార్టీ కార్యాలయానికి చేరుకుంటారని వివరించారు. అనంతరం జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో సమావేశం ఉంటుందన్నారు. కవితతో పాటు టీఆర్ఎస్ పార్టీ జిల్లా పరిశీలకులు, మాజీ మంత్రి బోడ జనార్ధన్, బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాబురావు, పలువురు




నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నుంచి టీఆర్ఎస్‌లో చేరికలు ఉంటాయని వినోద్ పేర్కొన్నారు. జిల్లాలోని పార్టీ నాయకులు, తెలంగాణ జాగృతి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దుర్గం శ్యామ్ రావు, రామ్ ప్రసాద్ గౌడ్ సాయి, మైనొద్దిన్, ఆత్రం వినోద్, తిరుపతి, శ్రీనివాస్, అబ్బు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు గుర్తింపు.. ఉద్యమ నృత్య కళాకారుడికి గద్దర్ స్మారక అవార్డు

**ఆసిఫాబాద్ జూన్ 14 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ఉద్యమ నృత్య కళాకారుడు దోంగ్రి సంతోష్‌కు ప్రతిష్ఠాత్మక 'ప్రజా కవి గూడ అంజన్న -- ప్రజా యుద్ధనౌక గద్దర్ స్మారక అవార్డు' లభించింది. తెలంగాణ సాంస్కృతిక సారథి ఛైర్మన్ వెన్నెల గద్దర్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా దోంగ్రి సంతోష్ ఆధ్వర్యంలోని నృత్య బృందం క్లాసికల్, తెలంగాణ జానపద గీతాలపై ఆకట్టుకునే ప్రదర్శనలు ఇచ్చింది. నృత్యాలతో ప్రేక్షకులను అలరించిన చిన్నారులు మానస, దోంగ్రి మోక్షిత, శివాని, విశ్వాస్‌లకు తెలంగాణ సాంస్కృతిక సమైక్య సభ్యులు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. అవార్డు అందుకున్న సందర్భంగా దోంగ్రి సంతోష్ మాట్లాడుతూ, ఉద్యమ ధూమ్‌ధాం నృత్య కళాకారుడిగా తనను గుర్తించి శాలువాతో




సత్కరించి ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుకు ఎంపిక చేసిన కొప్పర్తి సురేందర్, గుడిసెల కృష్ణ, కొయ్యల లింగన్నలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు.

## దండేపల్లిలో అలరించిన 'భక్త ప్రహ్లాద' నాటకం!



**దండేపల్లి, జూన్14(ప్రజాజ్యోతి):** ప్రాచీన కళలు, పౌరాణిక నాటకాలు అంతరించిపోతున్న ప్రస్తుత తరుణంలో.. మండల కేంద్రమైన దండేపల్లిలో ప్రదర్శించిన 'భక్త ప్రహ్లాద' పౌరాణిక నాటకం గ్రామస్తులను ఎంతగానో అలరించింది. స్థానిక మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఈ నాటక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. భీమారం మండలానికి చెందిన ప్రముఖ గోత్రాల కళాకారులు ఈ నాటకంలో తమ అద్భుత నటనతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. శనివారం రాత్రి 11 గంటలకు ప్రారంభమైన ఈ నాటక ప్రదర్శన.. ఆదివారం తెల్లవారుజామున 6 గంటల వరకు కనులపండువగా సాగింది. నాటకంలో భక్త ప్రహ్లాదుడు, హిరణ్యకశిపుడు, నరసింహస్వామి పాత్రలు పోషించిన కళా కారులు జీవభాష్యం పలికారు. వారి సంభాషణలు, హావభా వాలు, నటన తీరు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుని, పాత రోజులను గుర్తుకు తెచ్చాయి. నాటక ప్రదర్శన అనంతరం ఆదివారం ఉదయం కళాకారులు మున్నూరు కాపు సంఘ సభ్యుల ఇళ్లకు వెళ్లి, వారికి ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. గ్రామంలో పౌరాణిక నాటకాన్ని నిర్వహించి, ప్రాచీన కళలను ప్రోత్సహించి న కాపు సంఘ సభ్యులను, అద్భుతంగా ప్రదర్శించిన కళాకారుల ను పలువురు గ్రామస్తులు అభినందించారు.

## నాటి అల్లరికి నేటి ఆత్మీయత తోడు



**మంచిర్యాలరూరల్ జూన్14(ప్రజాజ్యోతి)** మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని శ్రీరాంపూర్ ఏరియాలోని శ్రీ లక్ష్మీ శిశు మందిర్ హై స్కూల్ 2006–07పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. 19 సంవత్సరాల అనంతరం వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన సహపాఠులు ఒకే వేదికపై కలుసుకుని ఆనందాన్ని పంచుకున్నారు. ఈసందర్భంగా ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ పాఠశాల రోజుల్లోని చిలిపి అల్లర్లు, మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమ భవిష్యత్తుకు బాటలు వేసి విద్యాబుద్ధులు నేర్పిన కరస్పాండెంట్ విజేందర్ రెడ్డి, ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి మెమెంటోలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, రాజ్‌కుమార్, కుమారస్వామి, బండి కుమార్, కనకయ్య, రాజలింగు, రమణారెడ్డి, దిలీప్ పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు సురేష్, ప్రవీణ్, కిరణ్, మణికంఠ, లావణ్య, రజిత తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆసిఫాబాద్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు మాజీ డీసీసీఎ అధ్యక్షుడు, వినతి





**ఆసిఫాబాద్ జూన్ 14 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మంచిర్యాలలో మర్యాదపూర్వకంగా కలిసి మాజీ డీసీసీ అధ్యక్షుడు, ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ప్రత్యేక వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రిని శాలువాతో సన్మానించారు.మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు నివాసంలో జరిగిన ఈ భేటీలో ఆసిఫాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. సాగునీటి ప్రాజెక్టుల మరమ్మతులు చేపట్టి కాలువల పనులు పూర్తి చేయడం, అసంపూర్తిగా ఉన్న వంతెనలను పూర్తి చేయడం, మారుమూల గ్రామాలకు బీటీ రోడ్లు, వంతెనలు మంజూరు చేయడం, నూతనంగా ఏర్పడిన ఆసిఫాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.అదేవిధంగా సింగరేణి ప్రభావిత గ్రామాల అభివృద్ధికి డీఎంఎఫ్‌టీ, సీఎస్ఆర్ నిధులు మంజూరు చేయడం, నియోజకవర్గంలోని 242 గ్రామ పంచాయతీలలో మౌలిక వసతుల కల్పనకు ఎస్‌డీఎఫ్ నిధులు విడుదల చేయడం, ఉషాగాం గ్రామంలోని హోజా తెగ కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం, గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులను విడుదల చేయడం, కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరు చేయాలని వినతిపత్రంలో కోరారు.ఆసిఫాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

# మంచిర్యాలలో మళ్లీ గులాబీ జెండా ఎగరడం ఖాయం

మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు




**మంచిర్యాల, 14, జూన్ (ప్రజాజ్యోతి):**మంచిర్యాలలో మళ్లీ గులాబీ జెండా ఎగరడం ఖాయమని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ధీమా వ్యక్తం చేశారు .మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అధ్యక్షతన నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం, ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జి నారదాసు లక్ష్మణ్, నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇంచార్జి కౌశిక్ హరి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నడిపెల్లి దివాకర్ రావు మాట్లాడుతూ, పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు కార్యకర్తలు కేసీఆర్ ఆశయసాధన కోసం అంకితభావంతో పనిచేస్తున్నారని, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి గ్రామం, మండలంలో విజయవంతం చేసి అధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికార బలంతో బీఆర్ఎస్‌కు సంబంధించిన ఓట్లను తొలగించే ప్రయత్నం చేసే అవకాశం ఉందని, అలాంటి చర్యలను పార్టీ శ్రేణులు అడ్డుకోవాలని సూచించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన గులాబీ జెండాలు, తోరణాలు, ఫ్లెక్సీలను మున్సిపల్ అధికారులు, పోలీసుల ద్వారా తొలగించడం దుర్మార్గమని విమర్శించారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు గులాబీ జెండా కనిపించినా భయం వేస్తోందని, ఆయన గెలిచిన తర్వాత నియోజకవర్గంలో గుండాయిజం, రౌడీయిజం పెరిగిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాల్సిన బాధ్యత తమపై ఉందని, కేసులకు భయపడకుండా కార్యకర్తలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకుల బెదిరింపులకు ఎవరూ భయపడవద్దని, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పే విధంగా పనిచేయాలని అన్నారు. మంచిర్యాల--అంతర్గాం వంతెనను రద్దు చేయడం ద్వారా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రజల అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. మంచిర్యాల, పెద్దపల్లి, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలకు కీలకమైన ఈ వంతెనను రద్దు చేయడం ప్రజల పట్ల ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రంగపేట వంతెనకు రూ.13.50 కోట్లు మంజూరు కాగా, దాని పనులు ప్రారంభించకుండా ఆ నిధులను లక్ష్మీ టాకీస్ నుంచి పాత మంచిర్యాల, అండాలమ్మ నగర్ వరకు ఆరు వరుసల రోడ్డు విస్తరణకు మళ్లించారని విమర్శించారు. రాళ్లవాగు నుంచి రంగపేట వరకు ఆరు వరుసల రోడ్డు నిర్మాణం ఎవరి ప్రయోజనాల కోసం జరుగుతోందో ప్రజలు ఆలోచించాలని అన్నారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కొనుగోలు చేసిన భూములకు అనుకూలంగా ఈ రోడ్డు నిర్మాణం చేపడుతున్నారనే అనుమానాలు వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఐబీ చౌరస్తా నుంచి శ్రీనివాస గార్డెన్ వరకు రోడ్డు విస్తరణకు రూ.35 కోట్లు మంజూరు చేసినప్పటికీ, అప్పట్లో నాలుగు వరుసల రోడ్డు సరిపోతుందని చెప్పిన వారు ఇప్పుడు తక్కువ రద్దీ ఉన్న ప్రాంతంలో ఆరు వరుసల రోడ్డు నిర్మించడం వెనుక స్వార్థ ప్రయోజనాలున్నాయని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు విషయంలో గతంలో సీబీసీఐడీ విచారణ వేస్తామని చెప్పిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఇప్పటివరకు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. 2014 నుంచి ఇప్పటి వరకు జరిగిన ధాన్యం కొనుగోళ్లపై వెంటనే సీబీసీఐడీ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. విచారణకు ఆదేశాలు ఇవ్వకపోతే రైతులను, ప్రజలను తప్పుదోవ పట్టించినందుకు ఎమ్మెల్యే ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ అధ్యక్షులు, టీబీజీకేఎస్ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 'వికసిత్ భారత్ 2047' లక్ష్యంగా స్లేట్ స్కూల్స్‌లో రెండు రోజుల ఉపాధ్యాయ శిక్షణ



**జన్నారం,జూన్14(ప్రజాజ్యోతి)** వికసిత్ భారత్ 2047' జాతీయ లక్ష్యానికి అనుగుణంగా, విజ్ఞాన్, స్లేట్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలోని స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో నవోదయం ఎడ్యుకేర్ కన్సల్టెన్సీ సహకారంతో రెండు రోజుల ఉపాధ్యాయ శిక్షణా కార్యశాల జూన్ 13, 14 తేదీల్లో నిర్వహించారు.తరగతి బోధనను బలోపేతం చేయడం, ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంచడం, ఆధునిక విద్యా అవసరాలకు అనుగుణంగా ఉపాధ్యాయులను సిద్ధం చేయడం ఈ వర్క్‌షాప్ ముఖ్య లక్ష్యాలు.'వికసిత్ భారత్ 2047' వైపు దేశం పయనిస్తున్న తరుణంలో పాఠశాలలు, ఉపాధ్యాయుల పాత్ర కీలకంగా మారింది. అభివృద్ధి చెందిన భారత్‌కు సామర్థ్యమైన విద్యార్థులు, బాధ్యతాయుత పౌరులు, నైపుణ్యమైన యువత, విలువలతో కూడిన విద్య అవసరం.ఈ దృష్టిని దృష్టిలో ఉంచుకుని ఆధునిక బోధనా నైపుణ్యాలు,సామర్థ్యాధారిత విద్య, అనుభవాత్మక అభ్యాస పద్ధతులు, ప్రభావవంతమైన తరగతి గది వ్యూహాలపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యశాలలో 21వ శతాబ్దపు బోధనా పద్ధతులు, 360 డిగ్రీ అసెస్‌మెంట్, సామర్థ్యాధారిత అభ్యాసం, పాఠ్య ప్రణాళిక రూపకల్పన, నిర్మాణాత్మక, అనుభవాత్మక అభ్యాసం, ప్రభావవంతమైన తరగతి గది కమ్యూనికేషన్, తరగతి గది నిర్వహణ, సంస్థాగత శ్రేష్ఠత, బ్లెండెడ్ లెర్నింగ్, సమగ్ర ఉపాధ్యాయ అభివృద్ధి, జీవితాంత అభ్యాస సామర్థ్యాలపై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యశాలకు ఎన్ఐఎస్ మాజీ డిప్యూటీ డైరెక్టర్, రీజినల్ డైరెక్టర్, జవహర్ నవోదయ విద్యాలయ మాజీ ప్రిన్సిపల్ అనిల్ కుమార్,ఐఐఎస్ఓయ మాజీ అదనపు డైరెక్టర్, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ కందుకూరి రమేష్, కెవిఎస్ హైదరాబాద్ మాజీ డిప్యూటీ కమిషనర్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత పి. వి. సాయి రంగారావు, సిబిఐ మాస్టర్ ట్రైనర్, మెంటర్ జబీన్ అబ్బాస్ అలీ ఫజిల్, ఎ. యుగంధర్ రెడ్డి రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరించి ఉపాధ్యాయులకు మార్గనిర్దేశం చేశారు.ఈ సందర్భంగా స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ ఎ. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయ శిక్షణ ఒకసారి జరిగే కార్యక్రమం కాదని, నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు.2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే తరగతి గదులు జిజ్ఞాస,క్రమశిక్షణ, నైపుణ్యాభివృద్ధి, సృజనాత్మకత, కమ్యూనికేషన్,వ్యక్తిత్వ నిర్మాణ కేంద్రాలుగా మారాలన్నారు. ఉపాధ్యాయులే నిజమైన జాతి నిర్మాతలని, అందుకే ఉపాధ్యాయ అభివృద్ధిలో పెట్టుబడి పెట్టడం దేశ భవిష్యత్తు నిర్మాణానికి ప్రత్యక్షంగా సంబంధించిందని తెలిపారు.స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అభివృద్ధికి జెఎస్3 బృందం కూడా గణనీయ సహకారం అందించింది. కోవిడ్ కాలంలో ఏప్రిల్ 2020లో ఏర్పడిన ఈ బృందంలో ఆర్మూర్ భాషిత స్కూల్ చైర్మన్ పి.సుందర్, వర్ని మల్లారెడ్డి మెమోరియల్ స్కూల్ చైర్మన్ అనంత జనార్ధన్, భైంసా, నిర్మల్ వేదం గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఎస్. శ్రీకాంత్ రెడ్డి సభ్యులుగా ఉన్నారు.ఫీడ్‌బ్యాక్, పరస్పర చర్చలు, ముగింపు సమావేశంతో ఈ 2 రోజుల కార్యశాల విజయవంతంగా ముగిసింది. విద్యార్థులకు మెరుగైన అభ్యాస అనుభవాలు అందించేందుకు, 'వికసిత్ భారత్ 2047' లక్ష్య సాధనకు స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఉపాధ్యాయ అభివృద్ధిలో నిరంతరం పెట్టుబడి పెడుతుందని మేనేజ్‌మెంట్ తెలిపింది.

# సింగరేణి కార్మికులు తమ శ్రమ, చెమటతో బొగ్గును ఉత్పత్తి చేసి సంస్థ అభివృద్ధికి తోడ్పడటమే కాకుండా దేశానికి వెలుగులు అందిస్తున్నారు





రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క



**మంచిర్యాల, 13, జూన్ (ప్రజాజ్యోతి):**సింగరేణి కార్మికులు తమ శ్రమ, చెమటతో బొగ్గును ఉత్పత్తి చేసి సంస్థ అభివృద్ధికి తోడ్పడటమే కాకుండా దేశానికి వెలుగులు అందిస్తున్నారని, కార్మికుల ఆత్మగౌరవాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. కొందరు వ్యక్తులు అసత్య ప్రచారాలతో సింగరేణి ప్రతిష్ఠను దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారని, అలాంటి ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. సింగరేణి సంస్థ సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం, అధికారులు, కార్మికులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈ జిల్లాలో రెండవ రోజు పర్యటనలో ఆదివారం మంచిర్యాల జిల్లాలోని శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ గనిని సందర్శించిన అనంతరం ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసనమండలి సభ్యులు దండే విఠల్, సింగరేణి సీఎండీ బుద్ధ ప్రకాష్ జ్యోతి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, డీసీపీ ఎ. భాస్కర్, సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి, ఐఏఎస్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ (ఐఏఎస్), డైరెక్టర్లు ఎల్.వి. సూర్య నారాయణ (ఆపరేషన్స్), కె. వెంకటేశ్వర్లు (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), గౌతమ్ పోట్రు, ఐఏఎస్ (పర్సనల్ అండ్ ఫైనాన్స్), ఈడీ (కోల్ మూవ్‌మెంట్) బి. వెంకన్న, ఐఆర్‌టీఎస్, జీఎం (కో-ఆర్డినేషన్ అండ్ మార్కెటింగ్) టి. శ్రీనివాస్, శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్, ఐఎన్టీయూసీ సెక్రటరీ డా.బి.జనక్ ప్రసాద్ ఆసిఫాబాద్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సింగరేణి సంస్థను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఓపెన్ కాస్ట్ గని సందర్శనలో భాగంగా రక్షణ పద్ధతులు, బొగ్గు నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత, నిల్వలు, రవాణా తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించినట్లు చెప్పారు. ముఖ్యంగా గ్రేడ్-10, గ్రేడ్-11 బొగ్గు ఉత్పత్తి, నిల్వ ప్రదేశాలు, నిర్వహణ రికార్డులను సమీక్షించినట్లు వివరించారు. సింగరేణి దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థలలో ఒకటని, సంస్థలో ప్రతి వ్యవహారం పారదర్శకంగా జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆస్తిగా ఉన్న సింగరేణి అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తోందని, దాని ప్రగతికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, అధునాతన వైద్య పరికరాలు, నూతన వైద్య విధానాల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. వైద్య సదుపాయాల విస్తరణతో పాటు కార్మిక కుటుంబాల ఆరోగ్య భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక సౌకర్యాలతో నవీకరిస్తున్నామని వెల్లడించారు. గ్రామీణ స్థాయి నుంచి ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు వారి పిల్లల విద్యాభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సింగరేణి కార్మికులకు రూ. 1.25 కోట్ల ప్రమాద బీమా సదుపాయం కల్పించినట్లు ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. అదేవిధంగా కార్మికుల పిల్లలు యూపీఎస్సీ పరీక్షలు, ఇంటర్వ్యూలకు హాజరయ్యేందుకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తోందన్నారు. ప్రభుత్వం, సింగరేణి సంస్థ సమన్వయంతో బొగ్గు గనులను మరింత అభివృద్ధి చేయడంతో పాటు కార్మికుల సంక్షేమం, సంస్థ భవిష్యత్ పురోగతికి అవసరమైన చర్యలను చేపడుతున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణి అభివృద్ధి అంటే తెలంగాణ అభివృద్ధి అని పేర్కొంటూ, సంస్థను మరింత బలోపేతం చేయడానికి అందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు మంచిర్యాల జిల్లాలో టీఆర్ఎస్‌వీ కవిత పర్యటన

**నేటి (ఈనెల 15 ) నుంచి 20 వరకు సింగరేణి ప్రాంతంలో 'బాయిబాట' కార్యక్రమం**




**మంచిర్యాల, 14, జూన్ (ప్రజాజ్యోతి):**తెలంగాణ రక్షణ సేన చీఫ్, టీఆర్ఎస్‌వీ నాయకురాలు కల్వకుంట్ల కవిత ఈ నెల 15 నుంచి 20వ తేదీ వరకు సింగరేణి ప్రాంతంలో విస్తృత పర్యటన చేపట్టనున్నారు. 'బాయిబాట' కార్యక్రమం పేరుతో నిర్వహించనున్న ఈ పర్యటనలో సింగరేణి కార్మికులు, గని కార్మిక కుటుంబాలు, యువత, మహిళలు, రైతులు, గిరిజనులు మరియు వివిధ వర్గాల ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకోనున్నారు. పర్యటనలో భాగంగా తొలి రోజు సోమవారం (జూన్ 15) ఉదయం 7 గంటలకు మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని కాసిపేట-1 మైన్ వద్ద గేట్ మీటింగ్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గని కార్మికులను కలిసి వారి సమస్యలు, ఉద్యోగ భద్రత, సంక్షేమ పథకాలు, కార్మిక హక్కులు, సింగరేణి సంస్థలో నెలకొన్న పరిస్థితులపై చర్చించనున్నారు. అనంతరం ఉదయం 10 గంటలకు మంచిర్యాల పట్టణంలోని ఎం కన్వెన్షన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని 'బాయిబాట' కార్యక్రమం ఉద్దేశాలు, సింగరేణి ప్రాంత ప్రజల సమస్యలు, కార్మిక సంక్షేమ అంశాలు, రాష్ట్ర రాజకీయ పరిణామాలపై తన అభిప్రాయాలను వెల్లడించనున్నారు. తదుపరి ఉదయం 11 గంటలకు బెల్లంపల్లిలో టీఆర్ఎస్ జెండా పండుగ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12 గంటలకు కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో జెండా పండుగతో పాటు టీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు ఇంద్రవెల్లి అమరవీరుల స్మారక స్థూపాన్ని సందర్శించి అమరవీరులకు నివాళులర్పిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు కెస్లాపూర్‌లోని నాగోబా ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. సాయంత్రం 4.30 గంటలకు లక్సెట్టిపేటలో టీఆర్ఎస్ జెండా పండుగ కార్యక్రమంలో పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. సింగరేణి ప్రాంతంలో ఆరు రోజుల పాటు కొనసాగే ఈ 'బాయిబాట' పర్యటన ద్వారా కార్మికుల సమస్యలు, స్థానిక ప్రజల ఆవేదనలు, నిరుద్యోగ యువత సమస్యలు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి, ఉపాధి అవకాశాలు, ప్రజా సమస్యలపై సమగ్ర అవగాహన పొందనున్నట్లు తెలంగాణ రక్షణ సేన నాయకులు తెలిపారు. కవిత పర్యటన నేపథ్యంలో మంచిర్యాల, బెల్లంపల్లి, లక్సెట్టిపేట, ఆసిఫాబాద్, ఇంద్రవెల్లి, కెస్లాపూర్ తదితర ప్రాంతాల్లో తెలంగాణ రక్షణ సేన శ్రేణులు భారీ ఏర్పాట్లు చేపట్టగా, కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కార్యకర్తలు సన్నద్ధమవుతున్నారు. సింగరేణి కార్మికులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

## కొక్కిరాల రఘుపతి రావు ట్రస్టుకు గవర్నర్ అవార్డు

**మంచిర్యాల, 14, జూన్ (ప్రజాజ్యోతి):**అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజభవన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కొక్కిరాల రఘుపతి రావు ట్రస్టుకు ప్రతిష్ఠాత్మక గవర్నర్ అవార్డు లభించింది. రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో రక్తదాన శిబిరాలు నిర్వహించి, ఎక్కువ రక్త యూనిట్ల సేకరణలో విశేష కృషి చేసినందుకు ఈ అవార్డును ట్రస్ట్‌కు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు తనయుడు చరణ్ రావు గవర్నర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా రక్తదాన శిబిరాల నిర్వహణ ద్వారా ప్రాణదానానికి తోడ్పడుతున్న కొక్కిరాల రఘుపతి రావు ట్రస్ట్ సేవలను పలువురు ప్రశంసించారు.



రక్తదానం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు సకాలంలో రక్తం అందించడంలో ట్రస్ట్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మంచిర్యాల జిల్లా కమిటీ సభ్యులు, ట్రస్ట్ ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయిలో లభించిన ఈ గౌరవం మంచిర్యాల జిల్లాకు గర్వకారణమని వారు అభిప్రాయపడ్డారు.

# ప్రకృతి మిత్ర” ఆధ్వర్యంలో వచన కవితా సంకలనం

**మంచిర్యాల, 14, జూన్ (ప్రజాజ్యోతి):**మంచిర్యాల జిల్లా కేంద్రంగా ఏర్పాటైన తెలంగాణ స్థాయి పర్యావరణ సామాజిక స్వచ్ఛంద సంస్థ “ప్రకృతి మిత్ర” ఆధ్వర్యంలో ప్రకృతి రక్షణ, పర్యావరణ సమతుల్యత, అడవులు, జీవ వైవిధ్య పరిరక్షణతో పాటు కాలుష్య నియంత్రణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన, పర్యావరణహిత జీవనశైలి వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు “ప్రకృతి మిత్ర” పేరుతో వచన కవితా సంకలనం వెలువరించనున్నట్లు సంస్థ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలంగాణ ప్రభుత్వ వాల్టా అథారిటీ పర్యావరణవేత్త గుండేటి యోగేశ్వర్ తెలిపారు. మంచిర్యాల నగరపాలక సంస్థ పరిధిలోని కలెక్టరేట్ రోడ్డులో ఉన్న ప్రకృతి మిత్ర కార్యాలయంలో నిర్వహించిన సంపాదక మండలి తొలి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాలు, విదేశాల్లో నివసిస్తున్న తెలుగు కవుల రచనలను ఈ సంకలనంలో చోటు కల్పించనున్నట్లు తెలిపారు .ఈ సంకలనానికి ప్రధాన సంపాదకుడిగా గుండేటి యోగేశ్వర్ వ్యవహరించగా, సహ సంపాదకులుగా మంచిర్యాల జిల్లాకు చెందిన ప్రముఖ కవులు, రచయితలు గోపగాని రవీందర్, అల్లాడి శ్రీనివాస్, కొండు జనార్ధన్,




తోకల రాజేశం వ్యవహరించనున్నట్లు తెలిపారు. వచన కవిత్వంలో విశేష కృషి చేసిన కవుల కవితలను ఎంపిక చేసేందుకు ప్రత్యేక సంపాదక మండలిని ఏర్పాటు చేసినట్లు వివరించారు .కవితల ఎంపిక, సంకలన రూపకల్పన, ప్రచురణకు సంబంధించిన తుది నిర్ణయాలు సంపాదక మండలివేనని స్పష్టం చేశారు. సాహిత్యాన్ని సామాజిక చైతన్యానికి వేదికగా ఉపయోగిస్తూ పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ సంకలన ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# ఉచిత వైద్య శిబిరానికి అనుహస్పందన... 250 మందికి పైగా వైద్య పరీక్షలు..



**తాండూర్ జూన్ 13 ప్రజాజ్యోతి**తాండూర్ మండలంలో అచలాపూర్ భారతి తీర్థ కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన ఉచిత న్యూరాలజీ వైద్య శిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది హైదరాబాదులో విధులు నిర్వహిస్తున్న ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ అభినయకుమార్ గట్టు జనరల్ సర్జన్ డాక్టర్ ముద్దు రాఘవ కృష్ణ ఎండి డాక్టర్ సృష్టి లో పాల్గొని వివిధ రకాల కార్పోరేట్ స్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించారు తాండూర్ బెల్లంపల్లి ప్రాంతాలకు చెందిన పలువు వివిధ సమస్యలతో శిఖరానికి వచ్చే పరీక్షలను చేసుకున్నారు వచ్చిన 250 ముందుకి కూడా వారి వారి సమస్యలను బట్టి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు టాబ్లెట్లు పంపిణీ చేశారు అవసరం ఉన్నవారికి మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రులు రెఫర్ చేశారు



హైదరాబాద్ అహ్మదాబాద్ పట్టణాలలో వైద్య వృత్తి నిర్వహిస్తూ పేరు ప్రఖ్యాతలకు ఘటించిన ఈ ముగ్గురు వైద్యులు కూడా అచ్చులాపూర్ వాస్తవ్యులే కావడం గమనార్హం అచలాపురం బ్రాహ్మణ సంఘ గట్టు విశ్వనాధ్ దంపతుల సహకారంతో నిర్వహించిన శిబిరాన్ని స్థానిక మహా వేద పాఠశాల ప్రధాన అధ్యాపకుడు దుద్దుల మనోహర్ శర్మ జ్యోతి వాళ్ళను చేసే ప్రారంభించగా బ్రాహ్మణ సంఘ ప్రతినిధుల తో పాటు స్థానిక సర్పంచ్ స్రవంతి ఉప సర్పంచ్ సంతోషా కలిపి కలిసి వైద్యులను సన్మానించారు శిబిరాన్ని వచ్చిన వారి కోసం బిస్కెట్లు తాగునీరు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో నిలువకులు స్థానిక బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు ఇతరులు పాల్గొన్నారు

## ప్రపంచానికి మోదీ పాలనే దిక్సూచి ఎంపీ గోడం నగేష్

**జన్నారం,జూన్14(ప్రజాజ్యోతి)** భారత కీర్తి ప్రతిష్టలను ప్రపంచ వ్యాప్తంగా ఇనుమడింపజేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీదేనని, నేడు ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూసేలా ఆయన అందిస్తున్న ఆదర్శ పాలనే దిక్సూచిగా నిలిచిందని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ అన్నారు.ఖానాపూర్ నియోజకవర్గం,జన్నారం మండలం మొర్రిగూడ గ్రామంలో ఆదివారం బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం, పార్టీ చేరికల కార్యక్రమం నిర్వహించారు. ఎంపీ గోడం నగేష్ సమక్షంలో గ్రామస్థులు, యువకులు పెద్ద సంఖ్యలో బీజేపీలో చేరారు. వారికి ఎంపీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మోదీ చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులై ప్రజలు బీజేపీ వైపు మొగ్గు



చూపుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్, జన్నారం మండల అధ్యక్షుడు మధుసూదన్ రావు, కొంతం శంకరయ్య, శంకరయ్య,బద్రి నాయక్, పాటు మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాలివాన బీభత్సానికి ఇండ్లు దెబ్బతిన్న బాధి తులకు ఇండ్లు,మంజూ రు,చేసి నష్టపరిహారం అందజేస్తాం

సిర్పూర్ (టి) శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ రావు హామీ



**జూన్ 14, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)నియో జకవర్గంలోని చింతల మానెపల్లి మండ లంలోని గూడెం,బూరు గూడ గ్రామాల్లో రెండు రోజుల క్రితం గాలి వాన భీభత్సానికి ఇండ్లు దెబ్బ తినడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారనే విషయం తెలుసుకుని బాధితులను పరామర్శించి న సిర్పూర్ (టి) ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితు లకు నష్టపరిహారంతో పాటు కొత్తగా ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తా మని హామీ ఇచ్చారు.

## గజ్జలమ్మ దేవికి ప్రత్యేక పూజలు



**కుంటాల జూన్ 14 (ప్రజాజ్యోతి)** మండల కేంద్రమైన కుంటాలలో ప్రసిద్ధి గంచిన గ్రామ ఇలావేల్పు గజ్జలమ్మ, ముత్యాలమ్మ,మహాలక్ష్మి అమ్మవర్ల, ఆలయలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించరు,అరతి, అర్చన, అభిషేకలు చేశారు, నిజామాబాద్, ఆదిలాబాద్, మహారాష్ట్ర, జిల్లాల నుండి భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని కోరికలు తీర్చే తల్లికి కోడెలు కోసి బోనం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. ప్రతి ఏటా అమ్మ వరికి బోనం దీప నైవేద్యలు సమర్పించి వ్యవసాయలు పనులు ప్రారంభిస్తామని అమ్మవారి ఆశీస్సులతో అధిక దిగుబడలుతో సిరులు కురుస్తాయని భక్తులు అన్నారు, ఆలయ పూజారి ఆధ్వర్యంలో జరిగిన పల్లకి సేవలో పాల్గొని తీర్థం ప్రసాదలు అందిపూచ్చుకున్నారు

## ఉప సర్పంచ్ ల పోరం గోవర్ధన అధ్యక్షుడిగా ప్రవీణ్ కుమార్



**మామడ జూన్ 15 (ప్రజా జ్యోతి)** మామడ మండల ఉప సర్పంచ్‌ల పోరం అధ్యక్షుడిగా గోవర్ధన ప్రవీణ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపసర్పంచ్ ఉపాధ్యక్షుడిగా పార్పెల్లి రాజారెడ్డి ,పొన్కల్ గ్రామ ఉప సర్పంచ్ , ప్రధాన కార్యదర్శిగా జాదవ్ ప్రేమ్ సింగ్ (ఆరెపల్లి ఉప సర్పంచ్), కార్యదర్శిగా రమణ రెడ్డి (ఆదర్శ నగర్ ఉపసర్పంచ్) తదితరులు ఎన్నికయ్యారు. ఉప సర్పంచ్‌ల హక్కుల సాధనకు సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడుతానన్నారు.

## మార్వాడి యువ మంచ్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సిర్పూర్(టి) శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు



**జూన్ 14, సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్ నగర్ అగ్రసేన్ భవన్లో మార్వాడి యువ మంచ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సిర్పూర్ (టి) ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ రావు.వారు మాట్లాడుతూ రక్త దాతలు ప్రాణదాత లని కొనియాడారు. ప్రతి ఒక్కరూ సంవత్సరంలో రెండుసార్లు రక్తదానం చేసే విధంగా ప్రజల్ని చైతన్య పరచాలని పిలుపు నిచ్చారు.అనంతరం రక్తదాతలను సన్మానించి మొమెంటోలు అంద జేశారు.ఈ కార్యక్రమంలో కాగజ్నగర్ డిఎస్పి వహీదుద్దీన్, సీఐ ప్రేమ్ కుమార్, డా. కృష్ణ రావు, శివ గౌడ్, మార్వాడి యువ మంచ్ సభ్యులు మురళి కృష్ణ జవర్, కపిల్ సోనీ, శుభం లోయ, అభిషేక్ సోనీ, హితేష్ అగర్వాల్, వివేక్ బజాజ్, గోవింద్ అసావా తదితరులు పాల్గొన్నారు.

## ఈదురు గాలుల బీభత్సం విరిగిపడ్డ విద్యుత్ స్తంభాలు





**నేరడిగొండ జూన్ 14( ప్రజాజ్యోతి):** మండలంలోని నాగమల్యాల్ గ్రామ పంచాయతీ పరిధిలోని గోవింద్‌పూర్ గ్రామంలో ఒక్కసారిగా వీచిన భారీ ఈదురు గాలులు తీవ్ర బీభత్సం సృష్టించాయి. గాలుల ధాటికి గ్రామంలోని ఆరు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. అలాగే, గ్రామానికి చెందిన రాథోడ్ నీలా బాయి ఇంటిపై కప్పు పూర్తిగా లేచిపోయింది. ఆడే సకారం, జాదవ్ భీంరావ్, ఆడే పరశురాంల ఇళ్లపై విద్యుత్ స్తంభాలు విరిగిపడటంతో ఇళ్లు పాక్షికంగా ధ్వంసమయ్యాయి. ఈ ప్రమాదంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. తక్షణమే స్పందించిన సర్పంచులు సమాచారం అందుకున్న వెంటనే నాగమల్యాల్ సర్పంచ్ గోడం నందిని అమృత్, పీచర సర్పంచ్ బైరి రాజేందర్, గోవింద్‌పూర్ గ్రామానికి చేరుకున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని, దెబ్బతిన్న ఇళ్లను మరియు విద్యుత్ స్తంభాలను వారు పరిశీలించారు. బాధితులతో మాట్లాడి, వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.గ్రామంలో నెలకొన్న ఈ అత్యవసర పరిస్థితిపై సర్పంచులు తక్షణమే బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. గ్రామంలో జరిగిన నష్టాన్ని, విద్యుత్ స్తంభాలు విరిగిపడిన విషయాన్ని ఆయనకు వివరించారు. దీనిపై ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సానుకూలంగా స్పందిస్తూ... గోవింద్‌పూర్ గ్రామంలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని, అధికారులను పంపి సహాయక చర్యలు చేపడతామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

# నిజంగా మునీరే... నేటి తరానికి దిక్సూచి

**కలం యోధుడి పుస్తక ఆవిష్కరణ సభలో ఘన నివాళులు కార్మికుల కష్టాలను కళ్లకు కట్టినట్లు చూపించిన మహోన్నత వ్యక్తి**

**తెలంగాణ ఉద్యమంలోనూ, కార్మిక ఉద్యమాల్లోనూ చెరగని ముద్ర వేసిన మునీర్**

**మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ప్రొఫెసర్ కోదండరాం ప్రశంసలు**





**మంచిర్యాల ప్రతినిధి జూన్ 14 ప్రజా జ్యోతి** పీడిత ప్రజల హక్కుల కోసం పిడికిలెత్తిన కలం ప్రాణం పోయేంతవరకు ప్రజల కోసం పోరాడిన మనిషి ప్రజలే జీవితం జీవితమే ప్రజలు అని నల్ల నేలపై పుట్టి, బొగ్గు బావుల మధ్య పెరిగి, కార్మికుల జీవితాలను తన అక్షరాలతో ప్రపంచానికి పరిచయం చేసిన కలం యోధుడు మునీర్ అని పలువురు వక్తలు కొనియాడారు. మాదాసి రామమూర్తి నక్క వెంకట్రావు రచించిన మునీర్ బాయ్ అనే పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం స్థానిక సి ఈ ఆర్ క్లబ్ లో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో భావోద్వేగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, తెలంగాణ ఉద్యమకారుడు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, చేతుల మీదుగా పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మేధావులు, బాల్య స్నేహితులు, కార్మిక సంఘాల నాయకులు, సాహితీవేత్తలు, అభిమానులు మునీర్ సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, ప్రజలే జీవితం జీవితమే ప్రజలు అని జీవించిన మహోన్నత వ్యక్తి. మునీర్. బొగ్గు గనుల చీకటి ప్రపంచంలో జీవిస్తూ వేలాది మంది కార్మికుల జీవితాల్లో ఆశల వెలుగులు నింపేందుకు నిరంతరం శ్రమించాడు" అని పేర్కొన్నారు.కార్మికుల జీవితాలను దగ్గరగా పరిశీలించి, వారి కష్టాలు, కన్నీళ్లు,బాధలు పోరాటాలను సమాజానికి తెలియజేయడమే మునీర్ జీవిత లక్ష్యమని అన్నారు. గనుల్లో శ్రమించే కార్మికుల జీవితాలు ఎంత కఠినంగా ఉంటాయో తన రచనల ద్వారా కళ్లకు కట్టినట్లు చూపించాడని కొనియాడారు. కార్మికుల పక్షాన నిలబడటమే కాకుండా వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడిన వ్యక్తిగా మునీర్ చరిత్రలో నిలిచిపోతాడని అన్నారు.మరోవైపు ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో మునీర్ పోషించిన పాత్రను గుర్తు చేసుకున్నారు. "తెలంగాణ ఆవిర్భావంలో మునీర్ పాత్ర మరువలేనిది. ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న సమయంలో తన కలం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చాడు. తెలంగాణ కోసం జరిగిన సకల జనుల సమ్మెలో కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తించి ఉద్యమ విజయానికి తన వంతు కృషి చేశాడు" అని తెలిపారు.తెలంగాణ ఉద్యమం కేవలం రాజకీయ పోరాటం మాత్రమే కాదని, అది సామాజిక న్యాయం కోసం జరిగిన ప్రజా ఉద్యమమని,ఆఉద్యమానికి మునీర్ వంటి వ్యక్తులు వెన్నెముకగా నిలిచారని పేర్కొన్నారు.ప్రజల ఆకాంక్షలను, ఉద్యమ స్ఫూర్తిని అక్షరాల్లో బంధించి ఉద్యమానికి మరింత బలం చేకూర్చిన జర్నలిస్టుగా మునీర్ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు.బొగ్గు బావుల్లో పనిచేసే కార్మికుల కుటుంబాలు ఎదుర్కొనే ఇబ్బందులు, ప్రమాదాలు, ఆర్థిక కష్టాలు, సామాజిక సమస్యలను మునీర్ తన రచనల్లో ఎంతో సహజంగా చిత్రించారని వక్తలు గుర్తు చేశారు. ఆయన కథలు, వ్యాసాలు చదివితే కార్మిక ప్రపంచం కళ్లముందు ప్రత్యక్షమవుతుందని పేర్కొన్నారు.మునీర్ కేవలం జర్నలిస్టు మాత్రమే కాదని, ఉద్యమకారుడు సామాజికవేత్త, కార్మికుల మిత్రుడని సభలో పలువురు అభిప్రాయపడ్డారు. కార్మికుల కోసం మాట్లాడే గొంతుకగా, వారి బాధలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లే వేదికగా ఆయన కలం పనిచేసిందన్నారు.నల్ల నేలపై పుట్టిన ఒక సాధారణ వ్యక్తి తన ఆలోచనలతో వేలాది మందికి స్ఫూర్తిగా మారడం గొప్ప విషయమని, మునీర్ జీవితం నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తుందని వక్తలు పేర్కొన్నారు. సమాజం కోసం ఎలా జీవించాలో, ప్రజల సమస్యలపై ఎలా స్పందించాలో మునీర్ జీవితం ద్వారానేర్చుకోవచ్చని అన్నారు.పుస్తక ఆవిష్కరణ సభలో పాల్గొన్న పత్రిక ఎడిటర్లు మాట్లాడుతూ, మునీర్ కార్మిక వర్గానికి అంకితమైన వ్యక్తి అని పేర్కొన్నారు. గనుల్లో పనిచేసే ప్రతి కార్మికుడి గుండె చప్పుడు ఆయన అక్షరాల్లో వినిపించేదని, అందుకే కార్మికులు ఇప్పటికీ ఆయనను తమ మనిషిగా భావిస్తారని చెప్పారు.మునీర్ ఈరోజు భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన ఆశయాలు, ఆలోచనలు, రచనలు సమాజానికి నిరంతరం దిశానిర్దేశం చేస్తూనే ఉంటాయని సభలో పలువురు అభిప్రాయపడ్డారు. ఆయన రచనలు భవిష్యత్ తరాలకు కార్మిక ఉద్యమాల చరిత్రను, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని తెలియజేసే అమూల్య సంపదగా నిలుస్తాయని పేర్కొన్నారు.బొగ్గు కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి మునీర్. ఆయన శరీరం దూరమైనా, ఆయన అక్షరాలు శాశ్వతం అని కొనియాడారు. అనంతరం మునీర్ జ్ఞాపకార్థం ఆయన శిలా విగ్రహాన్ని మందమర్రిలో ఏర్పాటు చేస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ విప్పు నల్లాల ఓదెలు, మల్లేపల్లి లక్ష్మయ్య, వాసిరెడ్డి సీతారామయ్య. కెంగర్ల మల్లయ్య,గురుజాల రవీందర్, జనం సాక్షి ఎడిటర్ రెహమాన్ స్నేహితులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు నిత్యావసర సరుకుకులు అందజేత

**రామకృష్ణాపూర్,జూన్ 14 (ప్రజా జ్యోతి):** సూపర్ బజార్ సెంటర్‌లో జంతు ప్రేమికుల సంఘం అధ్యక్షులు గంధం బాబురావు, కోల శ్రీనివాసుల ఆధ్వర్యంలో గోదావరిఖనికి చెందిన సోను భాయ్ దంపతులు ఐదుగురు నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ప్రార్థించే పెదాల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే సందేశంతో వారు ప్రతి నెలా మిత్రుల సహకారంతో పేదలకు సహాయం చేస్తున్నారు. అమెరికాలో ఉన్న కేశవరపు సత్య వెంకట్, నిమ్మల సంతోష్ రెడ్డి, మేడిపల్లి రోహిత్ రెడ్డి, హర్ష రెడ్డి, యాలంగిరి మీసాల కళ్యాణ్ కుమార్ తదితరుల సహకారంతో ఈ



సేవా కార్యక్రమం కొనసాగుతోంది. కార్యక్రమంలో రామిడి కుమార్, సత్యపాల్, తోకల రాజయ్య, రాజేందర్, గ్యాస్ శ్రీనివాస్, సత్య నారాయణ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లోనే ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ



మంచిర్యాల, 14, జూన్ (ప్రజాజ్యోతి):పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ఆదివారం మంచిర్యాల పట్టణంలో పర్యటించి ప్రజలతో మమేకమయ్యారు. ఉదయం హైటెక్ సిటీలోని బ్యాడ్మింటన్ కోర్టులో యువతతో కలిసి బ్యాడ్మింటన్ ఆడి క్రీడల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం మంచిర్యాల బాయ్స్ గ్రౌండ్‌ను సందర్శించి అక్కడ ప్రాక్టీస్ చేస్తున్న చిన్నారులతో క్రికెట్ ఆడారు. మైదానం అభివృద్ధికి అవసరమైన చర్యలపై వెంటనే స్పందించిన ఎంపీ గారు శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్‌తో ఫోన్‌లో మాట్లాడి గ్రౌండ్ అభివృద్ధికి ఉపయోగపడే విధంగా 20 ట్రిప్పుల మట్టిని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా చిన్నారుల క్రీడా ప్రోత్సాహం కోసం రెండు క్రికెట్ కిట్లను అందజేస్తానని హామీ ఇచ్చారు. క్రీడల ద్వారా యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగాలని ఆకాంక్షించారు. తదుపరి మార్కెట్ ప్రాంతంలోని రత్నలాల్ హోటల్ వద్ద స్థానిక వ్యాపారులు, ప్రజలతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. డ్రైనేజీ, రోడ్లు, పార్కింగ్, తాగునీటి వంటి సమస్యలను ప్రజలు ఎంపీ దృష్టికి తీసుకురాగా, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా హోటల్ యజమానులు, వ్యాపారుల తో మాట్లాడి వాణిజ్య అవసరాలకు ఉపయోగించే గ్యాస్ సరఫరా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గ్యాస్ సరఫరా సక్రమంగా జరుగుతుందా, ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అనే విషయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, "ప్రజల సమస్యలే నా సమస్యలు. ప్రజల మధ్యే ఉంటూ వారి అవసరాలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయడం నా బాధ్యత. ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలుకు నిరంతరం కృషి చేస్తాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువత, క్రీడాకారులు, వ్యాపారులు, ప్రజలు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ లో 40 లక్షల టన్నుల బొగ్గు మాయంపై విచారణ జరపాలి

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి

సంచలంగా మారిన లేఖ

మంచిర్యాల, 14, జూన్ (ప్రజాజ్యోతి):సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సీసీఎల్)లో 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందన్న ఆరోపణలపై అత్యవసర విచారణ చేపట్టాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఈ లేఖ సంచలనం గా మారింది. ముఖ్యమంత్రికి పంపిన డీఓ లేఖలో మంత్రి కిషన్ రెడ్డి సింగరేణి సంస్థ తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటిదని పేర్కొన్నారు. సుమారు 40 వేల మంది ఉద్యోగులకు, వారి కుటుంబాలకు జీవనాధారం కల్పించడమే కాకుండా దేశ బొగ్గు ఉత్పత్తి, ఇంధన భద్రతలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఇటీవల పలు పత్రికల్లో ప్రచురితమైన వార్తల ప్రకారం రూ. 1,600 కోట్ల విలువైన 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైనట్లు వచ్చిన ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని లేఖలో పేర్కొన్నారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం నుంచి సింగరేణికి రూ. 51,500 కోట్లకు పైగా బకాయిలు రావాల్సి ఉన్న నేపథ్యంలో ఈ ఆరోపణలు నిజమైతే సంస్థ ఆర్థిక స్థిరత్వంపై మరింత ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఆరోపణల్లో వాస్తవం ఉందో లేదో తక్షణమే సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు వెలికితీయాలని, అలాగే సంస్థలో ఉన్న భద్రతా వ్యవస్థలు, అంతర్గత నియంత్రణలు, పర్యవేక్షణ యంత్రాంగం సమర్థంగా పనిచేస్తున్నాయో లేదో పరిశీలించాలని ముఖ్యమంత్రిని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థలను వినియోగించడం, నిరంతర సమీక్షా విధానాలను అమలు చేయడం అవసరమని సూచించారు. దీంతో వ్యవస్థలోని లోపాలను ముందుగానే గుర్తించి సరిదిద్దడంతో పాటు సంస్థ సామర్థ్యం, పారదర్శకత, విశ్వసనీయత మరింత బలోపేతం అవుతాయని అన్నారు. సింగరేణి సంస్థ సజావుగా పనిచేయడం, ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వ్యక్తిగతంగా జోక్యం చేసుకోవాలని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తన లేఖలో విజ్ఞప్తి చేశారు.

**ఒక్క కిలో బొగ్గు కూడా పక్కదారి పట్టే అవకాశం లేదు–**




**ఆరోపణలు వాస్తవం కాదు**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు......**

కాగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సీసీఎల్)లో 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందన్న ఆరోపణలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి అధికారులు స్పష్టమైన వివరణ ఇచ్చారు. మంచిర్యాల జిల్లా పర్యటన లో రెండవరోజు ఆదివారం శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్ట్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఓపెన్ హౌస్ తనిఖీలో పాల్గొని అన్ని వివరాలు తెలుసుకున్నారు. ఉప ముఖ్యమంత్రికి ఉత్పత్తి, రవాణా వ్యవస్థలపై సమగ్ర వివరాలు సీఎండీ, డైరెక్టర్లు సవివరంగా అందించారు. లోడింగ్ నుంచి డిస్పాచ్ వరకు ప్రతి దశ డిజిటల్ నిఘాలోనే ఉంటుందని, బొగ్గు ఉత్పత్తి నుంచి రవాణా వరకు అన్ని ప్రక్రియలపై ప్రత్యక్షంగా ఆరా కొనసాగుతుందని అంతో సింగరేణిలో పారదర్శక వ్యవస్థపై ఉప ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. జీపీఎస్ ట్రాకింగ్, జియో ఫెన్సింగ్, ఎన్ఏపీ ఆధారిత పకడ్బందీ పర్యవేక్షణ ఉంటుదన్నారు. బొగ్గు అక్రమ రవాణాకు తావులేదని సింగరేణి యాజమాన్యం కూడా స్పష్టం చేసింది. ఈ అంశం పై స్వయంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి విచారణను కోరడం, మరో వైపు బిఆరేస్ అగ్ర నాయకులు హరీష్ రావు, కే టి ఆర్ లు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నే ఉన్నారు. మరి ఈ అంశం లో సింగరేణి లో ఏమి జరుగుతుందో అని అందరు ఉత్కంఠతనగా ఎదురుచూస్తున్నారు.

## విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమ

మరోసారి వార్త లోకి ఎక్కిన బాసర త్రిబుల్ ఐటీ కళాశాల

ఉదయం టిఫిన్ లో బొద్దింక కలకాలం

నాణ్యతలేని ఆహారాన్ని పెడుతున్నారంటూ విద్యార్థులు ఆందోళన



బాసర .జూన్ 14. (ప్రజా జ్యోతి): బాసర త్రిబుల్ ఐటీ యూనివ ర్సిటీ వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది త్రిబుల్ ఐటీ యూ నివర్సిటీలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు యూనివర్సిటీ లో గల మేస్ నిర్వాహకులు ఇష్టారాజ్యంగా ఆహారాన్ని అందిస్తు న్నారు ఆదివారం ఉదయం ఈవెన్ శక్తి మేస్లోని అల్పాహారంలో చపాతి ఆలూ కుర్మా లో బొద్దింక రావడంతో విద్యార్థులు ఆందో ళనకు గురయ్యారు రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ నిరుపేద విద్యార్థు లకు నాణ్యమైన విద్యతో పాటు భోజన సౌకర్యం కల్పిస్తూ కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్న ఇక్కడ మాత్రం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదు గతంలో కూడా పలుమార్లు ఆహారంలో పురుగులు ప్రత్యక్షమైన సంఘటనలు ఉన్న అధికా రులలో ఎలాంటి చలనం లేదు దీంతో విద్యార్థులు ఆకలి ఉన్న పస్తులు ఉంటున్నామని ఆవేదన వ్యక్త పరుస్తున్నారు గతంలో కూడా నాసిరకం ఆహారాన్ని తిని ఫుడ్ పాయిజన్ ఐ ఆస్పత్రి పాలైన సంఘటనలో ఉన్నాయి యూనివర్సిటీలోని అధికారులు విద్యార్థుల దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన భోజనం ఆహారం అదేవిధంగా చూడాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు

## రాజీ మార్గమే రాజ మార్గం

ఈ నెల 20 న రెండవ జాతీయ లోక్ అదాలత్

జాతీయ లోక్ అదాలత్ ద్వారా ప్రజలకు తక్షణ న్యాయం

కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని జిల్లా ఎస్పీ

డా.జి.జానకి షర్మిల విజ్ఞప్తి



ఖానాపూర్ జూన్ 14 (ప్రజా జ్యోతి ) నిర్మల్ జిల్లాప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగ పరచుకోవాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కక్షిదారులు కోర్టు పరిధిలో ఉన్న వివిధ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.జిల్లా ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన తక్కువ ఖర్చుతో పరిష్కరించడానికి భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగపరచుకోవాలని జిల్లా ఎస్పీ అన్నారు

**ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ**

ఈ నెల 20 న జరిగే..రెండవ జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఇందులో చిన్న చిన్న కేసులు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు సివిల్ డిస్ప్యూట్లు వంటి వివాదాలు లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కారం పొందవచ్చని తెలిపారు. న్యాయ స్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను తక్కువ సమయంలో ముగించుకోవచ్చన్నారు.అంతేకాకుండా, ఇది ఒక శాంతియుత పరిష్కార విధానం కాబట్టి ఇరు పక్షాలు పరస్పరరాజి అంగీకారంతో సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. కోర్టు లో గల కేసులలో త్వరగా పరిష్కారం చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ప్రకటనలో వివరించారు.

## బాసర సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్మానించిన మాజీ చైర్మన్



బాసర జూన్ 14 (ప్రజా జ్యోతి) బాసర మండల కేంద్రంలో ఇటీవలే నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ హెచ్ ఓ సర్కిల్ ఇన్స్పెక్టర్ దీపక్‌ను స్థానిక ప్రజా ప్రతినిధి సింగిల్ విండో మాజీ చైర్మన్ ఙబిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుకం రామారావు స్థానిక పోలీస్ స్టేషన్ లో సిఐను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి పదవి బాధ్యతల శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల నిరంతర కృషిని రామారావు అభినందించారు.

## చదువుల తల్లికి అమావాస్య అవరోధమా..!





మామడ జూన్ 15 ( ప్రజా జ్యోతి) వేసవి సెలవులు ముగించుకుని విద్యార్థిని విద్యార్థులు స్కూలు బాట పట్టాల్సిన సమయం. ఇప్పటికే బ్యాక్ టు స్కూల్ అంటూ పిల్లలు అమ్మమ్మ ఇళ్ల నుండి నానమ్మ నుండి ఇంటికి చేరుకున్న వైనం ఒకపక్క తల్లిదండ్రు లలో కొత్త పుస్తకాలు కొనాలి కొత్త డ్రస్సులు కొనాలి స్కూలు ఫీజులు కట్టాలి అని ఆందోళన మొదలైంది. ఇది ఇలా ఉండగా ఎక్కువ శాతం స్కూలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం జూన్ 15వ తేదీ ప్రారంభించాల్సిం దిగా సంసిద్ధులయ్యారు అయితే ఇక్కడ ఒక చిన్న చిక్కు వచ్చి పడింది. జూన్ 15వ తేదీ అమావాస్య రావ డంతో పిల్లల స్కూలుకు పంపాలా వద్దా అనే సందిగ్ధంలో తల్లిదండ్రులు పడ్డారు. పలువురు తల్లిదండ్రులు స్కూలు యాజమాన్యాలకు ఫోన్ చేసి 15వ తేదీ అమావాస్య కదా మేము స్కూల్ కి 16 నుంచి 17 నుంచో పంపిస్తామంటూ ఇప్పటికే సమాచారం అందిస్తున్నట్లు తెలియవస్తుంది. పండి తులు మాత్రం చదువుల తల్లికి అమావాస్య అవరోధం కాదు అని వాదిస్తు న్నారు. ఏది ఏమైనాప్పటికీ మంచి చెడులు అనేవి మనం చేసే పనిని బట్టి మన తలపెట్టిన కార్యాన్ని బట్టి ఉంటాయంటూ విశ్లేషకులు అంటున్నారు. మంచి మనసుతో చేసే ఏ పని అయినా ఇలాంటి సెంటిమెంట్లు వర్తించవని కొందరు వాదిస్తున్నారు. ఎవరు ఎన్ని చెప్పినా ప్రతి ఒక్కరికి ఒక నమ్మకం అనేది ఉంటుంది నమ్మకమే జీవితం అంటూ ముందుకు కొనసాగాల్సిందే. ప్రతి విషయం అనుభవపూర్వకంగా ఎదురయ్యే సమస్యలను బట్టి పరిష్కారం దొరు కుతుందని అందరూ భావిస్తున్నారు. ఈ విద్యాసంవత్సరంలో విద్యార్థినీ విద్యా ర్థులు అందరూ ఉత్తమ ఫలితాలు సాధించి మంచి భవిష్యత్తు ఉండాలని ప్రజా జ్యోతి ప్రత్యేకంగా కోరుకుంటుంది.

## డాక్టర్ బి. జనక్ ప్రసాద్ నిర్విరామ కృషి ఫలితం

**సింగరేణి కార్మికుల కీలక సమస్యలకు పరిష్కార మార్గం**

**ఐఎన్టియుసి కేంద్ర కమిటీ నాయకులు**

**డాక్టర్ బి. జనక్ ప్రసాద్ కు స్వగృహంలో ఘనంగా సన్మానం**



మంచిర్యాల, 14, జూన్ (ప్రజాజ్యోతి):సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంలో ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ చేసిన నిరంతర కృషి ఫలించిందని ఐఎన్టియుసి కేంద్ర కమిటీ నాయకులు అన్నారు. పెండింగ్‌లో ఉన్న డిపెండెంట్ అభ్యర్థులకు నియామక పత్రాల అందజేత, సింగరేణిలో మెడికల్ బోర్డు పునరుద్ధరణ, మారుపేర్ల మార్పు వంటి కీలక అంశాలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ద్వారా ప్రకటన చేయించడంలో ఆయన విశేష పాత్ర పోషించారని కొనియాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను డాక్టర్ జనక్ ప్రసాద్ అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. మెడికల్ బోర్డు పునరుద్ధరణ, మారుపేర్ల మార్పు, కార్మికుల సొంతింటి కల, పెర్క్స్‌పై ఆదాయపు పన్ను సమస్య, నూతన బావుల ఏర్పాటు, విజిలెన్స్ కేసుల త్వరిత పరిష్కారం తదితర అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, సింగరేణి యాజమాన్యాన్ని పలుమార్లు కలిసి వినతులను సమర్పించినట్లు తెలిపారు. డాక్టర్ జనక్ ప్రసాద్ కృషి ఫలితంగా డిపెండెంట్ ఉద్యోగాల వయోపరిమితి 30 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాలకు పెరగడం, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.1.20 కోట్ల జీవిత బీమా, కాంట్రాక్ట్ కార్మికులకు రూ.40 లక్షల బీమా సౌకర్యం, ప్రభుత్వ రంగ సంస్థల చరిత్రలో తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల్లో వాటా కల్పించడం వంటి నిర్ణయాలు అమలులోకి వచ్చాయని తెలిపారు. అలాగే నైని బ్లాక్‌లో ఉత్పత్తి ప్రారంభం, 126 మంది ఎక్స్‌టర్నల్ అభ్యర్థులకు క్లర్క్ ఉద్యోగాల కల్పన, 600 మంది డిపెండెంట్ అభ్యర్థులకు నియామక పత్రాల అందజేత, సింగరేణి బొగ్గు బ్లాక్‌లను సంస్థకే కేటాయించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం, తొమ్మిది నూతన బావుల ఏర్పాటుకు సూచనలు చేయడం వంటి అంశాల్లో ఆయన కృషి కీలకమైందన్నారు. ఈ నెల 13న మంచిర్యాలలో జరిగిన కార్యక్ర మంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క 335 మంది డిపెండె ట్ అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తూ, సింగరేణిలో మెడికల్ బోర్డును తిరిగి పునరుద్ధరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయనున్నట్లు ప్రకటించడం డాక్టర్ జనక్ ప్రసాద్ కృషికి నిదర్శనమని నాయకులు అన్నారు. కారుణ్య నియామకాల మెడికల్ బోర్డు ప్రక్రియలో పారదర్శకత పెంపొందించి అవినీతికి తావులేకుండా చర్యలు తీసుకునేలా కృషి చేయడంలో కూడా ఆయన పాత్ర ప్రశంసనీయమని తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, వారి కుటుంబ సభ్యుల తరఫున ఐఎన్టియుసి కేంద్ర కమిటీ నాయకులు డాక్టర్ బి. జనక్ ప్రసాద్‌ను వారి స్వగృహంలో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి ఉద్యోగులు, కార్మికులందరూ డాక్టర్ జనక్ ప్రసాద్ చేస్తున్న కృషికి అండగా నిలవాలని, ఐఎన్టియుసిని గుర్తింపు సంఘంగా మరింత బలోపేతం చేసి కార్మికుల హక్కులు, సంక్షేమాన్ని పరిరక్షించాలని ఐఎన్టియుసి కేంద్ర నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు ఎస్. నర్సింహారెడ్డి, పి. ధరంపురి, సి. త్యాగరాజన్, కాంపల్లి సమ్మయ్య, జెట్టి శంకర్ రావు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంశెట్టి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రాస్ రోడ్డు వద్ద గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

**145 గ్రాముల గంజాయి, మొబైల్ ఫోన్ స్వాధీనం**





జైపూర్, జూన్ 14: ప్రజా జ్యోతి జైపూర్ మండలంలోని ఇందారం క్రాస్ రోడ్డు వద్ద గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 145 గ్రాముల గంజాయి, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు వెల్లడించారు. నమ్మదగిన సమాచారం మేరకు జైపూర్ సీఐ నవీన్ ఆదేశాలపై ఎస్ఐ భూమేష్ పోలీసు సిబ్బందితో కలిసి ఇందారం క్రాస్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో పోలీసులను గమనించిన ఓ వ్యక్తి అక్కడి నుంచి పారిపోవడానికి ప్రయత్నించగా అనుమానం వచ్చి అతడిని అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో అతడు జైపూర్‌కు చెందిన షేక్ ఆఫ్రీద్ (23)గా గుర్తించారు.నిందితుడు కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నానని, అయితే అధిక డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో మహారాష్ట్ర రాష్ట్రంలోని చంద్రపూర్ ప్రాంతం నుంచి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి జైపూర్, పరిసర ప్రాంతాల్లో ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నాడు. అనంతరం అతని వద్ద ఉన్న బ్యాగును పంచుల సమక్షంలో తనిఖీ చేయగా ఒక ప్యాకెట్‌లో డ్రై గంజాయి లభించింది. తూకం వేయగా 145 గ్రాముల గంజాయి ఉన్నట్లు నిర్ధారణ అయింది.అలాగే గంజాయి కొనుగోలు, విక్రయాలకు ఉపయోగిస్తున్నట్లు తెలిపిన రియల్‌మీ 6 ప్రో మొబైల్ ఫోన్‌ను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.3,500 ఉంటుందని అధికారులు అంచనా వేశారు. గంజాయి ప్యాకెట్, పాలిథీన్ కవర్, మొబైల్ ఫోన్‌ను సీజ్ చేసి నిందితుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఏసీపీ వెంకటేశ్వర్లు తెలిపారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచినట్లు పేర్కొన్నారు. నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్న ఎస్ఐ భూమేష్‌తో పాటు పోలీసు సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

# ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి టీఆర్ఎస్ అధినేత్రి కవితక్కా రాకలి

**కేరమేరి,జూన్ 14(ప్రజాజ్యోతి )**ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించే తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)పార్టీ కార్యాల యం ప్రారంభోత్సవం తోపాటు పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి టీఆర్ఎస్ పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత హాజరవతున్నారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కిర్మిల్ల వినోద్ తెలిపారు. సోమవారం ఉదయం 10.30 గంటలకు పార్టీ జెండా కార్యక్రమం తోపాటు పార్టీ కార్యాలయం కూడా ప్రారంభోత్సవం, జెండా ఆవిష్కరణ ఉంటుందని ఆయన తెలిపారు.అంతకు ముందు జిల్లా కేంద్రంలోని ఫారెస్ట్ చెక్ పోస్ట్ నుండి ప్రజా ర్యాలీ ( రోడ్ షో)ప్రారంభమై గాంధీ చౌక్, వివికనంద్ చౌక్ , అంబేద్కర్ చౌక్ మీదుగా కోమరం భీమ్ చౌక్ వరకు వెళ్లి మహనేయులందరికీ పూల మాలలు వేసి తిరిగి ర్యాలీ తో గుండి రోడ్లో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయానికి చేరుకొని టీ ఆర్ ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు,పార్టీ అభిమానులతో సమావేశం నిర్వహిస్తుందని



అన్నారు. ఈ సందర్భంగా ఆమె తోపాటు ఆసిఫాబాద్ జిల్లా టీ ఆర్ ఎస్ పార్టీ పరిశీలకులు మాజీ మంత్రి బొడ జనార్ధన్, బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాబురావు, పలువురు నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సంధ్బంగా వివిధ పార్టీల నుండి తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్ పార్టీ లో చేరికలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే ఈ క్రార్యక్రమానికి జిల్లాలోని పార్టీ నాయకులు,తెలంగాణ జాగృతి నాయకులు, పార్టీ కార్యకర్తలు,పార్టీ అభిమానులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దుర్గం శ్యామ్ రావు,రామ్ ప్రసాద్ గౌడ్ సాయి,మైనొద్దిన్,ఆత్రం వినోద్,తిరుపత?

# నేడు జూన్ 15 ప్రపంచ వృద్ధులపై దుర్వినియోగ అవగాహన దినోత్సవం

**ప్రపంచ వృద్ధులపై దుర్వినియోగ అవగాహన దినోత్సవం: ప్రేమ, గౌరవమే వారికి నిజమైన భరోసా**

**మంచిర్యాల, 14, జూన్ (ప్రజాజ్యోతి):**ప్రపంచవ్యాప్తంగా వృద్ధులపై జరుగుతున్న దుర్వినియోగం, నిర్లక్ష్యం, వేధింపులపై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జూన్ 15న ప్రపంచ వృద్ధులపై దుర్వినియోగ అవగాహన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. వృద్ధులకు గౌరవప్రదమైన జీవనం, భద్రత, సంరక్షణ కల్పించాల్సిన అవసరాన్ని ఈ దినోత్సవం గుర్తు చేస్తుంది. వృద్ధులపై దుర్వినియోగం అనేక రూపాల్లో కనిపిస్తుంది. శారీరక హింస, మానసిక వేధింపులు, ఆర్థిక దోపిడీ, నిర్లక్ష్యం చేయడం, సామాజికంగా ఒంటరిని చేయడం, వారి ఆస్తులను అక్రమంగా స్వాధీనం చేసుకోవడం వంటి చర్యలు వృద్ధుల హక్కులను కాలరాస్తున్నాయి. జీవితమంతా కుటుంబం కోసం కష్టపడి, పిల్లలను ఉన్నత స్థితికి తీసుకువచ్చిన తల్లిదండ్రులు వృద్ధాప్యంలో ఆదరణకు నోచుకోకపోవడం ఆందోళన కలిగించే అంశంగా మారుతోంది. ఈ దినోత్సవం ప్రధాన లక్ష్యాలు వృద్ధుల హక్కులను పరిరక్షించడం, వారిపై జరిగే దుర్వినియోగం మరియు నిర్లక్ష్యాన్ని అరికట్టడం, గౌరవప్రదమైన జీవనాన్ని కల్పించడం, కుటుంబాలు మరియు సమాజంలో అవగాహన పెంచడం, వృద్ధులకు భద్రత మరియు ఆరోగ్య సేవలు అందేలా చూడడం. నేటి సమాజంలో యువత ప్రభుత్వ ఉద్యోగాలు, సాఫ్ట్‌వేర్ రంగం, ప్రైవేటు సంస్థలు, వ్యాపార రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నప్పటికీ, కొంతమంది తమ తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్న ఘటనలు కనిపిస్తున్నాయి. ఆర్థికంగా సహాయం చేయడమే బాధ్యత కాదని, ప్రేమ, ఆప్యాయత, ఆదరణ, సమయం కేటాయించడం కూడా అంతే ముఖ్యమని గుర్తించాల్సిన అవసరం ఉంది. ప్రత్యేకంగా బొగ్గు గనులు ఉన్న సింగరేణి ప్రాంతాల్లో కూడా ఈ అంశం చర్చనీయాంశంగా మారుతోంది. సింగరేణిలో పనిచేసిన కార్మికుడు మెడికల్ అన్‌ఫిట్ అయినప్పుడు కారుణ్య నియామకాల ద్వారా అతని కుమారుడు, కుమార్తె లేదా అల్లుడికి ఉద్యోగావకాశం కల్పించే విధానం వేలాది కుటుంబాలకు జీవనాధారంగా నిలిచింది. ఈ అవకాశాల ద్వారా అనేక కుటుంబాలు ఆర్థికంగా స్థిరపడ్డాయి. అయితే సింగరేణి ప్రాంతంలో అధిక శాతం కుటుంబాలు తమ వృద్ధ తల్లిదండ్రులను గౌరవంగా చూసుకుంటూ, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నప్పటికీ, కొంతమంది కుటుంబాల్లో




మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు పొందిన వారిలో కొందరు తమ తల్లిదండ్రులైన మాజీ సింగరేణి కార్మికులు, విశ్రాంత ఉద్యోగుల పట్ల ఆశించిన స్థాయిలో ఆదరణ చూపడం లేదనే ఆవేదన వ్యక్తమవుతోంది. దశాబ్దాల పాటు సింగరేణి అభివృద్ధికి తమ శ్రమను అంకితం చేసిన విశ్రాంత ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యుల ప్రేమ, ఆప్యాయత, ఆదరణ కోసం ఎదురుచూస్తున్నారు. వారికి కావలసింది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు. చిన్నప్పటి నుంచి ప్రేమానురాగాలతో పెంచిన పిల్లల నుంచి అదే ప్రేమ, గౌరవం, మానవీయత లభించాలని కోరుకుంటున్నారు. వృద్ధుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా చట్టపరమైన రక్షణ కల్పిస్తున్నాయి. తల్లిదండ్రులను పోషించని పిల్లలపై చర్యలు తీసుకునే నిబంధనలు అమల్లో ఉన్నాయి. అవసరమైతే వారి ఆదాయాల నుంచి పోషణ భృతి చెల్లించే అవకాశాలు కూడా ఉన్నాయి. అయినప్పటికీ చట్టాలు కల్పించేది ఆర్థిక భద్రత మాత్రమే. కానీ వృద్ధులు ఆశించేది కుటుంబ బంధాలు, ఆప్యాయత, ఆత్మీయత, మానసిక భరోసా. ప్రపంచ వృద్ధులపై దుర్వినియోగ అవగాహన దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. వృద్ధులను గౌరవించాలి. వారి అనుభవాలకు విలువ ఇవ్వాలి. ప్రేమ, ఆదరణ అందించాలి. వృద్ధుల సంక్షేమం కుటుంబం, సమాజం, ప్రభుత్వాల ఉమ్మడి బాధ్యత. నేడు మనం వారికి అందించే గౌరవం, రేపు మనకు లభించే సంస్కారానికి నిదర్శనం అవుతుంది.

## నకిలీ పత్రాల ఫోర్జరీ ముగ్గురిపై కేసు నమోదు

**వాహన నంబర్, ఛాసిస్, ఇంజిన్ నంబర్లను ఫోర్జరీ చేసి తెలంగాణలో రిజిస్ట్రేషన్‌కు యత్నం**

**వాహన తనిఖీలలో పట్టుబడ్డ నిందితులు ముగ్గురిపై కేసు నమోదు, అరెస్ట్, రిమాండ్. నకిలీ పత్రాలు, ఫోర్జరీ వ్యవహారంపై కేసు నమోదు**

**ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి**



**బోథ్,జూన్ 14 (ప్రజా జ్యోతి)**

**నిందితులు :**

1) ఎస్.కె. నయీమ్ (37) s/o శ్రీ షేక్ టీబన్,వృత్తి : డ్రైవర్, నివాసం : సోనాల గ్రామం, బోథ్ మండలం.

2) మాకునూర్ విజయ్ కుమార్, వాహనానికి సంబంధించిన ఛాసిస్, ఇంజిన్ నంబర్లను తొలగించి ఫోర్జరీ వెల్డింగ్ పనులు చేసిన వ్యక్తి.

3) పెందూర్ ఇంద్రు, స్క్రాప్‌కు వెళ్లిన ఏపీ 23 జె 1036 వాహనానికి సంబంధించిన పత్రాలను నిందితుడికి అందజేసిన వ్యక్తి.

స్క్రాప్ చేయబడిన వాహనాల నంబర్ల సహాయంతో రిజిస్ట్రేషన్కు పాల్పడిన మోసగాళ్లను అరెస్టు చేయడం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి బోథ్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన పాత్రికా సమావేశంలో వివరాలను వెల్లడించారు. జూన్ 13వ తేదీ ఉదయం బోథ్ కోరమాండల్ జంక్షన్ వద్ద పోలీసు సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, ఒక మహీంద్రా మ్యాక్స్ వాహనం పోలీసులను గమనించి వెనక్కి తిరిగి వెళ్లేందుకు ప్రయత్నించింది. అనుమానం రావడంతో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, వాహనానికి సంబంధించిన ఛాసిస్ నంబర్, ఇంజిన్ నంబర్‌లలో మార్పులు చేసినట్లు గుర్తించారు.వాహన డ్రైవర్ ఎస్.కె. నయీమ్ ను విచారించగా, మహారాష్ట్ర రాష్ట్రంలోని లాతూర్ ప్రాంతం నుండి మహీంద్రా మ్యాక్స్ వాహనాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపాడు. ఆ వాహనానికి సరైన పత్రాలు లేకపోవడంతో తెలంగాణ లో రిజిస్ట్రేషన్ పొందేందుకు మరో వాహనానికి సంబంధించిన పత్రాలు, నంబర్లను ఉపయోగించి ఫోర్జరీచేసినట్లు ఒప్పుకున్నాడు

**విచారణలో**

మాకునూర్ విజయ్ కుమార్ ఇంటి వద్ద అసలు ఛాసిస్, ఇంజిన్ నంబర్లను తొలగించి ఫోర్జరీ పనులు చేయించినట్లు వెల్లడైంది. అలాగే స్క్రాప్‌కు వెళ్లిన ఎపి 23 జి 1036 వాహనానికి చెందిన పత్రాలను పెందూర్ ఇంద్రు వద్ద నుండి రూ.10,000లకు సేకరించి వాటిని ఉపయోగించి నకిలీ పత్రాలు రూపొందించి నట్లు తెలిసింది. ఈ ఘటనపై బోథ్ పోలీస్ స్టేషన్‌లో క్రైం నెం. 140/2026 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు డి ఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ అధికారులను మోసం చేయడం, నకిలీ పత్రాలు సృష్టించడం, వాహన వివరాలను ఫోర్జరీ చేయడం వంటి అంశాలపై విచారణ కొనసాగుతున్నదని తెలిపారు.ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ఇంజన్ నెంబర్లు, చేసేస్ నెంబర్లు చెరిపివేసిన వాహనాలను ప్రజలు కొనవద్దని ఒరిజినల్ ఆర్ సి చూసిన తర్వాతనే వాహనాలను కొనాలని సూచించారు. అదేవిధంగా ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై కఠినంగా చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. చేసేస్ నెంబర్లను ఇంజన్ నెంబర్లను చెరిపి వేయడానికి ప్రయత్నించిన వారిపై సైతం చర్యలు తీసుకోబడ్డాయని తెలిపారు. నిందితులపై ఫోర్జరీ మరియు చీటింగ్ కేసులను నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో సీఐ డీ గురుస్వామి, బోథ్ ఎస్ఐ వి. పురుషోత్తం, హెడ్ కానిస్టేబుల్ మదన్, పోలీస్ సిబ్బంది కీలక పాత్ర పోషించినట్లు డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి అభినందించారు.

# ఉపముఖ్యమంత్రి పేరు బట్టి విక్రమార్క కాదు.. బకాయిల విక్రమార్క

మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు



**మంచిర్యాల, 14, జూన్ (ప్రజాజ్యోతి):** ఉపముఖ్యమంత్రి పేరు బట్టి విక్రమార్క కాదు.. బకాయిల విక్రమార్క అని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు .మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎల్ఐసీ కాలనీలోని తన నివాసంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, టిబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డితో కలిసి ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుపై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలులో పూర్తిగా విఫలమైందని, ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. సింగరేణిలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును అబద్దాలు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ నేతలు విమర్శించడం సరికాదన్నారు. అబద్దాలు మాట్లాడింది హరీష్ రావు కాదని, రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు బీఆర్ఎస్ పార్టీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అసత్య ప్రచారం చేసి అధికారంలోకి వచ్చారని అన్నారు. దేవుళ్లపై ఒట్లు వేసి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిపోయారని, అందుకే భట్టి విక్రమార్క పేరు "బట్టి విక్రమార్క" కాదు "బకాయిల విక్రమార్క" గా మారిందని వ్యాఖ్యానించారు. మంచిర్యాల పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును ఆదర్శంగా తీసుకోవాలని ఉపముఖ్యమంత్రి చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. ప్రేమ్ సాగర్ రావును ఆదర్శంగా తీసుకోవాలంటే గుండాయిజం, రౌడీయిజం, దాడులు, భూకబ్జాలు చేయాలనే సందేశం ఇస్తున్నారా అని ప్రశ్నించారు. రెండున్నర సంవత్సరాల్లో ప్రేమ్ సాగర్ రావు బ్యాంకులకు ఉన్న రూ.500 కోట్ల అప్పులు తీర్చారని చెప్పడం వెనుక అవినీతి ఎంత జరిగిందో ప్రజలకు తెలుసని ఆరోపించారు. ముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యేల వరకు తమ తమ స్థాయిల్లో అక్రమాలు, అవినీతికి పాల్పడుతూ కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని దివాకర్ రావు విమర్శించారు. భట్టి విక్రమార్క తన నియోజకవర్గం ఎంత ముఖ్యమో మంచిర్యాల కూడా అంతే ముఖ్యమని చెప్పారని, అయితే మంచిర్యాలలో జరుగుతున్న భూకబ్జాలు, రౌడీయిజం, గంజాయి ముఠాలు, అక్రమ వసూళ్లు మీ నియోజకవర్గంలో కూడా ఉన్నాయా అని ప్రశ్నించారు. విశ్వనాథ ఆలయంలో ఇటీవల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ప్రభుత్వం, బీఆర్ఎస్ హయాంలో 2023 ఆగస్టు 10న మంజూరైన రూ.1.97 కోట్ల నిధులతో అప్పుడే పనులు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. దివాకర్ రావుకు పేరు వస్తుందనే రాజకీయ కక్షతోనే ఆలయ అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ఆలయం ముందు ఉన్న దుకాణాలను కూల్చివేయడం వల్ల నెలకు రూ.2 లక్షల ఆదాయం నష్టం జరిగిందన్నారు. వేల కోట్ల రూపాయలు లూటీ చేసిన వారిని ఆదర్శంగా తీసుకుంటే మంచిర్యాల మాత్రమే కాదు, మొత్తం తెలంగాణ నాశనం అవుతుందని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంచిర్యాల, బెల్లంపల్లి, మందమర్రి ప్రాంతాల్లో సింగరేణి భూముల్లో నివసిస్తున్న వేలాది కుటుంబాలకు ఇంటి పట్టాలు అందించిన ఘనత కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఇంకా పట్టాలు రాని వారు దరఖాస్తు చేసుకున్నప్పటికీ ప్రభుత్వం మారిపోవడంతో ఇవ్వలేకపోయామని, ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రిటైర్డ్ సింగరేణి కార్మికులకు ఇళ్ల నిర్మాణం కోసం రెండు గుంటల భూమి ఇస్తానని ప్రేమ్ సాగర్ రావు ఇచ్చిన హామీ ఇప్పటికీ అమలు కాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రులు, ఎమ్మెల్యేలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కారుణ్య నియామకాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి నైతిక హక్కు లేదని, వాటిని తీసుకువచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని అన్నారు. గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి పనులను అసెంబ్లీలో ప్రస్తావించిన కాంగ్రెస్ నేతలు, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి పథంలో నడిపించిన కేసీఆర్ సేవలను ఎందుకు గుర్తించడం లేదని ప్రశ్నించారు. ప్రస్తుత విధానాలతో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం భవిష్యత్తులో రాజకీయంగా నామరూపాలు లేకుండా పోతుందని దివాకర్ రావు హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు, టిబీజీకేఎస్ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జ్ఞాపకాలను నెమరేసుకున్న ఖానాపూర్ లో 1993- 94 ఎస్ఎస్సి బ్యాచ్

**32 సంవత్సరాల పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం**

**ఘనంగా గురువులకు సన్మానం**



**ఖానాపూర్ జూన్ 14( ప్రజా జ్యోతి )** 32 సంవత్సరాల క్రితం ఒకే చోట చదివిన విద్యార్థులు గురువుల, జ్ఞాపకాలను నెమరేసుకున్నారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ లో 1993 –94 ఎస్ఎస్సి బ్యాచ్కు (10వ తరగతి) చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం స్థానిక జీవిఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా ఆదివారం జరిగింది పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి సంఘటితంగా ఒకే చోట కలవడానికి అడ్డగడ్ల రమేష్,ఓంకార్ రవి బాలేకర్ రంజిత్ కుమార్ నడిమట్ల కిషన్ టి ఎన్ స్వామి అనిల్ కుమార్ మామిడి వేణు కడార్ల సుజాత, శ్రద్ధ తీసుకొని తమకు బాల్యంలో పాఠాలు చెప్పిన గురువులు దేవన్న, ప్రహ్లాద్, విట్టల్,నరసింహారావు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు 32 సంవత్సరాల తర్వాత ఒకే చోట కలిసిన పూర్వ విద్యార్థులు పాఠశాల రోజుల్లోని మధుర జ్ఞాపకాలను నెమరేసుకుంటూ భావోద్వేగానికి గురి అయ్యారు మూడు దశాబ్దాల సుదీర్ఘ సమయం తర్వాత ఒకరినొకరు కలుసుకోవడం ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు తమ బాగోగులను ఒడిదడుగులను తమ కుటుంబాల పర్యారాన్ని పంచుకొని ఉబ్బి తబ్బిబ్బయ్యారు అప్పటి గురువుల క్రమశిక్షణతో నేర్పిన విద్యాబుద్ధులే జీవితానికి బాటలు వేశాయని పలువురు ప్రస్తుతం కొనసాగుతున్న జీవన స్థితిగతులను తమ ప్రసంగాల్లో గురువులకు నాటి తోటి విద్యార్థులకు వివరించారు ఈ కలయిక పట్ల గురువులు విద్యార్థులు తమను జ్ఞాపకం ఉంచుకొని ఇలా అవకాశాలు కల్పించడం వల్ల మరింత ఉత్సాహం ఆనందం కలిగిందని హర్షం వ్యక్తం చేశారు భవిష్యత్తులో కుటుంబాలు కలిసి ఉండేందుకు వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసుకొన్నారు

## విద్యుత్ ఘాతంతో యువకుడి మృతి



**సోనాల, జూన్ 14 ( ప్రజాజ్యోతి ):** సోనాల మండల కేంద్రానికి చెందిన పరశురాం సమీప గ్రామంలోని గుర్రాల తాండలో భావన నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు విద్యుత్ ఘాతంతో మరణించడం జరిగింది. ఈ విషాద ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఆర్టీసీ బస్సుల్లో పోలీసుల నిఘ మత్తు పదార్థాల నియంత్రణకు కఠిన చర్యలు

- ఎస్సై ఇమ్రాన్ ఖాన్



**నేరడిగొండ, జూన్ 14 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లో గంజాయి వినియోగం, రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఆదిలాబాద్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) అఖిల్ మహాజన్ ఉత్తర్వుల ప్రకారం.. ఆదివారం నేరడిగొండలో పోలీసులు, ఈగల్ టీమ్ సంయుక్తంగా మెరుపు తనిఖీలు నిర్వహించారు. నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీల్లో ప్రత్యేకంగా స్నిఫర్ డాగ్ (జాగిలం) ను రంగంలోకి దించారు. నేరడిగొండ మండల కేంద్రం, వడ్డూర్ గ్రామంతో పాటు ఆర్టీసీ బస్సులు, ప్రధాన కూడళ్లు, అనుమానాస్పద ప్రాంతాల్లో జల్లెడ పట్టారు. గంజాయి వినియోగదారులు, విక్రేతలు, పాత నేరస్థులే లక్ష్యంగా ఈ సోదాలు సాగాయి. ఈ సందర్భంగా ఎస్సై ఇమ్రాన్ ఖాన్ మాట్లాడుతూ.. యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న గంజాయి, ఇతర మత్తుపదార్థాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల అదుపు నకు ఇలాంటి ఆకస్మిక తనిఖీలు మరి యు ప్రత్యేక నిఘా చర్యలు ఇకముందు కూడా నిరంతరాయంగా కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు. అనుమానితులు, అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

## మేదరి మహేంద్ర కులానికి డి ఎన్ టీ గా గుర్తింపు



ఇచ్చోడ జూన్ 14 ( ప్రజాజ్యోతి )తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 10 ద్వారా మేదరి మహేంద్ర కులాన్ని డి నోటిఫైడ్, నోమాడిక్, సెమీ నోమాడిక్ కమ్యూనిటీలా జాబితాలో అధికారికంగా చేర్చినందుకు తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం హర్షం వ్యక్తం చేస్తున్నాము తెలంగాణ రాష్ట్ర మేదరి మహేంద్ర సంఘం సహాయ ప్రచార కార్యదర్శి పిల్లి నరేష్ మాట్లాడుతూ ఈ నిర్ణయం మేదరి మహేంద్ర సమాజాభివృద్ధికి చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని ఈ గుర్తింపుతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సీడ్ పథకం సహ డి నోటిఫైడ్ నోమాడిక్ సెమినోమాడిక్ కమ్యూనిటీల కోసం అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందే అవకాశం కలుగుతుందని, అలాగే విద్యా ఉపాధి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయంగా ప్రత్యేక అవకాశాలు లభించడంతోపాటు సామాజిక ఆర్థిక సాధికారతకు కొత్త మార్గాలు తెరుచుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఈ విజయానికి తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం చేపట్టిన నిరంతర పోరాటం ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తులు సమాజ ప్రతినిధులు కృషి కారణమని తెలియజేశారు మరియు ఈ యొక్క కృషికి మేదరి కుల అభివృద్ధికి నిరంతరం ఆలోచిస్తూ తెలంగాణ రాష్ట్ర మేదరి మహేంద్ర సంఘం పక్షాన పోరాడిన మా రాష్ట్ర అధ్యక్షులు జగ్గిగల శ్రీనివాస్ మరియు బీసీ ఏ గ్రూపు నుండి 49 కులాలు జు గ్రూపు నుండి రెండు కులాలను గుర్తించి డి ఎన్ టి లో చేర్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎన్నో సంవత్సరాల తరువాత మా పోరాట ఫలితాన్ని గుర్తించి మమ్ములను గుర్తించిన ఈ ప్రభుత్వానికి ఎంతో రుణపడి ఉన్నాము అని కొనియాడారు

## నేటి నుండి బడులు పునఃప్రారంభం

**చేరని కొత్త కిట్లు – యూనిఫాం**







నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 15 ,( ప్రజాజ్యోతి ). నూతన విద్యా సంవత్సరం పాఠశాలలు సోమవారం నుండి పునః ప్రారంభం కానున్నాయి. ఉత్తమ విద్య అందేలా విద్యాశాఖ కసరత్తు చేస్తుంది .ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులను సమకూర్చేలా చర్యలు తీసుకుంటున్నారు. విద్యా సంవత్సరం మొదటి రోజే పాఠ్యపుస్తకాలు అందించేలా ఆయా పాఠశాలలకు చేరవేశారు ముందస్తుగానే పాఠశాల తరగతి గదులు ఆవరణను శుభ్రం చేయాలని ఆదేశాలు జారీ చేశారు .ప్రభుత్వం ప్రకటించిన విద్యార్థుల కొత్తకిట్లు మాత్రం ఇంకా బడులకు చేరలేదు తరగతుల వారిగా మూడు రకాల యూనిఫాం నిరాణయించినా ఇంతవరకు క్షేత్రస్థాయికి రాలేదు.

# ఎస్సీ సంక్షేమ సంఘం కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు గా డాక్టర్.జాడి దిలీప్ కుమార్

**ఎస్సీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు తీగల అశోక్ కుమార్**


ఎస్సీ సంక్షేమ సంఘం
SC SANKSHEMA SANGAM
APPOINTMENT NOTIFICATION OF
KOMARAM BHEEM ASIFABAD
DISTRICT PRESIDENT
JAI BHIM



**జూన్ 14, సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** ఎస్సీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు తీగల అశోక్ కుమార్ ఆమోదంతో కొమురం భీం, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ జాడీ దిలీప్ కుమార్ నియమక మైనట్లును పత్రిక ప్రకటన విడుదల చేస్తూ చరవాణి పై తెలియజేశారు. ఎస్సీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా నియమక మైన డాక్టర్. జాలి దిలీప్ కుమార్, మాట్లాడుతూ... తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా నియమించి న ఎస్సీ సంక్షేమ సంఘం నేషనల్ ప్రెసిడెంట్ తీగలా అశోక్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ సంక్షేమ సంఘంలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తానని సమస్త నిర్ణయాలకు లోబడి లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్తానని డాక్టర్ జాడి దిలీప్ కుమార్ అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజక వర్గంలోని చింతల మానేపల్లి మండలం బాబాసాగర్ గ్రామానికి చెందిన డాక్టర్ జాడీ దిలీప్ కుమార్‌ను ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్,కొమురం భీం ఆసిఫాబాద్ డిస్ట్రిక్ ప్రెసిడెంట్ గా నియమిం చిన ఎస్సీ వెల్ఫేర్ అసోసి యేషన్ నేషనల్ ప్రెసిడెంట్ తీగల అశోక్ కుమార్, ఎస్సీ సంక్షేమ సంఘం సంస్థ విస్తరణ, బలోపేతం అదేవిధంగా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ లక్ష్యాల సాధన కోసం, సంఘం జాతీయ అధ్యక్షులు తీగల అశోక్ కుమార్ ఆమోదంతో,డాక్టర్ జాడి దిలీప్ కుమార్ ను ఈరోజు నుండి కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడిగా అధికారికంగా నియమిస్తున్నట్లు తెలియజేశారు.షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ విద్యాభివృద్ధి,ఉపాధి అవకాశాల పెంపు, సామాజిక న్యాయం మరియు సంక్షేమ కార్యక్రమాల అమలులో సంఘం ఆశయాలు, లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంలో ఆయన సమర్థవంతంగా పనిచేస్తా రని విశ్వాసనీయ ఆశా భావం వ్యక్తం చేశారు. జిల్లా స్థాయిలో సంఘం బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి, సామాజిక చైతన్య కార్యక్రమాల నిర్వహణకు అదేవిధంగా షెడ్యూల్డ్ కులాల సమగ్ర అభివృద్ధికి ఆయన తన సేవలను అంకితం చేస్తారని కొని యాడారు.ఈ సందర్భంగా డా.జాడి దిలీప్ కుమార్ కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. డా. జాడీ దిలీప్ కుమార్ ఎస్సీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష పదవీకాలం విజయవంతంగా సాగాల ని ఆకాంక్షించారు.

# ఆదివాసీల హక్కుల రక్షణకై రాజీలేని పోరాటం

**తుడుందెబ్బ' రాష్ట్ర స్థాయి సమావేశంలో కీలక తీర్మానాలు**
**లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి**
**జీవో నెం. 3, పెసా, 1/70 చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి**
**రాష్ట్ర తుడుందెబ్బ అధ్యక్షులు గోడం గణేష్**



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 14 (ప్రజా జ్యోతి)** ఆదివాసీల రాజ్యాంగ బద్ధమైన హక్కుల రక్షణ కోసం, వారి న్యాయమైన డిమాండ్ల సాధ నకై రాబోయే రోజుల్లో ఉద్య మాలను మరింత ఉధృతం చేస్తామని ఆదివాసి హక్కుల పోరాట సమితి (తు దుందె బ్బ) రాష్ట్ర కమిటీ స్పష్టం చే సింది. ఆదిలాబాద్ పట్టణం లోని కేసీబీ గార్డెన్‌లో ఆదివా సి హక్కుల పోరాట సమితి రాష్ట్ర స్థాయి విస్తృత సమావే శం ఆదివారం అత్యంత ప్రతి ష్టాత్మకంగా నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్రతు దుందెబ్బ అధ్యక్షులు గోడం గ ణేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీల మనుగడ, హక్కుల సాధనే ధ్యేయంగా పలు కీలక తీర్మా నాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

**8 ప్రధాన డిమాండ్లతో తీర్మా నాలు**

లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తక్షణమే తొలగించి, అసలైన ఆదివాసీలకు న్యాయం చేయాలి. జీవో నెం. 3 పు నరుద్ధరించాలి. గిరిజన ప్రాంతాల్లోని ఉద్యోగాల్లో స్థాని క ఆదివాసీలకే 100% అవకాశాలు కల్పించే జీవో నంబర్ 3 ను యథావిధిగా అమలు పరచాలి. ఆదివాసి నిరుద్యోగుల కోసం ఏజెన్సీ ప్రాంతాల్లో ప్ర త్యేక డీఎస్సీ ని వెంటనే ప్రక టించాలి. 1/70 చట్టం రక్షణ, ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేత రుల భూ ఆక్రమణలను నిరోధించే 1/70 చట్టాన్ని పక్కా గా, కఠినంగా అమలు చేయాలి. ఐదో షెడ్యూల్,

**పె సా అమలు;**

భారత రాజ్యాంగం ఆదివాసీలకు కల్పించిన 5వ షెడ్యూల్ భూభా గాన్ని పూర్తిగా రక్షించాలి. గ్రామ సభలకు సర్వాధి కారాలు కల్పించే పెసా చట్టా న్ని క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలి.

**పోడు భూములకు పట్టాలు:**

తరతరాలుగా అడవినిన మ్ముకుని సాగుచేసుకుంటున్న ఆదివాసీ లందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా పోడు భూ ములకు తక్షణమే హక్కు ప త్రాలు (పట్టాలు) పంపిణీ చే యాలి.

**కల్తీ విత్తనాల నివారణ**

ఏజెన్సీ ఏరియాలో ఆదివాసి రైతులను నిలువునా ముంచు తున్న కల్తీ విత్తనాలు, నకిలీ పురుగుల మందుల విక్రయా లను అరికట్టి, బాధ్యులైన వ్యాపారులపై కఠిన చర్యలు తీ సుకోవాలి తదితర డిమాం డ్ల వారు ఏక గ్రీవంగా తీర్మా నం చేసి ఆమోదించారు. ఈ డిమాండ్ లపై ప్రభుత్వం స్పం దించకుంటే ఉద్యమం తప్ప దని హెచ్చరించారు. ఈ సంద ర్భంగా సమావేశంలో పాల్గొన్న ముఖ్య నాయకులు మాట్లా డుతూ ఆదివాసీల జల్, జంగ ల్, జమీన్ హక్కులను కాల రాసే ఏశక్తినైనా అడ్డుకుంటామని హెచ్చరించారు. పాలకులు ఆదివాసీల పట్ల నిర్లక్ష్య వైఖరిని వీడాలని, తుడుందెబ్బ డిమాండ్లపై ప్రభుత్వం తక్షణమే సానుకూలంగా స్పందించా లని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని గిరిజన గూడేలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేప డతామని స్పష్టం చేశారు.

**హాజరైన ముఖ్య నాయకులు**

ఈ మహాసభలో తుడుందెబ్బ జాతీయ అధ్యక్షులు వట్టం ఉ పేందర్ జాతీయ ప్రధాన కా ర్య దర్శి రమణాల లక్ష్మయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బక శ్రావణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉయక సుదర్శన్, ముఖ్యఉద్యమ నాయకులు కుమార శ్యామ్ రావు, రాష్ట్ర ఉపాధ్య క్షులు వెట్టి మనోజ్, అర్కశే షారావు రాష్ట్ర కార్యదర్శి, గోడం రేణుక బాయి, ఉయక ఇంద్రలతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు,ఆదివాసి ఉద్యమకారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సిర్పూర్ పేపర్ మిల్లు కార్మికుల వెరిఫికేషన్ ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

**సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆర్ త్రివేణి డిమాండ్**

**జూన్ 14, సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియో జకవర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ మండలంలో ఉన్న సిర్పూర్ పేపర్ మిల్లులో గుర్తింపు కార్మిక సంఘం వెరిఫికేషన్ ఎన్నికలను తక్షణమే నిర్వహించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆర్. త్రివేణి డిమాండ్ చేశారు.సిర్పూర్ పేపర్ మిల్లు మెయిన్ గేటు ముందు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు 26,వ రోజుకు చేరుకున్న సందర్భంగా కార్మికులకు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆర్. త్రివేణి, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకత్వం మద్దతు తెలియజేస్తూ యూనియన్ నాయకులు దీక్షా శిబిరంలో కూర్చొని కార్మికుల పోరాటానికి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగాసిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆర్.త్రివేణి మాట్లాడుతూ.. సిర్పూర్ పేపర్ మిల్లులో గుర్తింపు కార్మిక సంఘం వెరిఫికేషన్ ఎన్నికలను వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఎన్నికల నిర్వహణకు అడ్డంకిగా ఉన్న హైకోర్టు కేసును యాజమాన్యం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు.సిర్పూర్ పేపర్ మిల్లు తెలంగాణ రాష్ట్రం లో ఉన్నందున భారత కార్మిక చట్టాలు పూర్తిగా వర్తిస్తాయని, వాటికి లోబడి ఫ్యాక్టరీని నిర్వహించడం యాజమాన్యం బాధ్యత అని అన్నారు. కార్మికుల అభిప్రాయాలను, చట్ట బద్ధమైన హక్కులను పరిగణనలోకి తీసుకో



కుండా యాజమాన్యం వ్యవహరించడం సరైన పద్ధతి కాదని విమర్శించారు.కార్మికుల ప్రజాస్వామ్య హక్కులను గౌరవిస్తూ వెరిఫికేషన్ ఎన్నికలను ఆలస్యం చేయకుండా నిర్వహించాలని, మెజారిటీ కార్మికుల మద్దతు పొందిన సంఘంతో యాజమాన్యం చర్చలు జరిపి ఒప్పందాలు చేసుకోవడం ద్వారా పరిశ్రమలో సుస్థిర మైన కార్మిక సంబంధాలు ఏర్పడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వెలిశాల క్రిష్ణమాచారి తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మ స్వరూప యూనియన్ జిల్లా నాయకులు లక్ష్మీ పంచశీల పద్మా సురేఖ సరస్వతీ రజినీ తదితరులు పాల్గొన్నారు.

# జొన్నల కొనుగోళ్లలో రికార్డు సృష్టించిన ఆదిలాబాద్ జిల్లా

**రైతులకు రూ.270 కోట్లకు పైగా చెల్లింపులు కొనుగోలు కేంద్రాల సంఖ్య 16 నుంచి 26 కు పెంపు**

**73 వేల మెట్రిక్ టన్నుల జొన్నల సేకరణ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 14( ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలో రైతు సం క్షేమానికి అత్యంత ప్రాధాన్య త నిస్తూ జొన్నల కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించిన ఫలితంగా ఈ యాసంగి సీజన్ లో జొన్నల కొనుగోళ్లు రికార్డు స్థాయికి చేరుకున్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు పండించిన జొన్నలకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, పంట విక్రయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిం దన్నారు. గత యాసంగి సీజన్ లో జిల్లాలో 16 కొనుగోలు కేంద్రాలు ఉండగా, ఈ ఏడాది వాటి సంఖ్యను 26కు పెంచినట్లు తెలిపారు. దీంతో రైతులు తమ సమీప ప్రాంతాల్లోనే పంటను విక్రయించుకునే అవకాశం లభించిందన్నారు.గత యాసంగి-2025లో జిల్లాలోని 16 కొనుగోలు కేంద్రాల ద్వారా 56,017 మెట్రిక్ టన్నుల జొ న్నలను సేకరించగా, యాసం గి-2026లో 26 కొనుగోలు కేం ద్రాల ద్వారా 73,094 మెట్రిక్ టన్నుల జొన్నలను కొనుగోలు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే గత ఏడాది 56,017 మెట్రిక్ టన్నుల జొన్నలను రవాణా చేయగా, ఈ ఏడాది ఇప్పటికే 67,222 మెట్రిక్ టన్నుల జొన్నలను రవాణా చేసి నట్లు తెలిపారు. జొన్నల కొను గోళ్ల కోసం గత ఏడాది రూ.1 88.83 కోట్లను రైతులకు చె ల్లించగా, ఈ ఏడాది రైతులకు రూ.270.37 కోట్ల మేర చెల్లింపులు చేసినట్లు వెల్లడించారు. రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టిం దని, రైతుల ఆర్థికాభివృద్ధి, వ్యవసాయ రంగ బలోపేతమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని క లెక్టర్



స్పష్టం చేశారు.జొన్నల కొనుగోలు ప్రక్రియను విజయ వంతంగా నిర్వహించడంలో సహకరించిన వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, పౌర సరఫరాల శాఖల అధికారు లు, కొనుగోలు కేంద్రాల నిర్వా లో హకులు, రైతు సంఘాలు, రైతులకు ఈ సందర్భంగా జి ల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ బడుల విద్యార్థుల జయకేతనం

**బాసర ట్రిపుల్ ఐటీలో 65 మందికి సీట్లు**

**ప్రతి భావంతులను అభినం దించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు**

**ప్రభుత్వ బడుల్లో చేర్పించండి**

**తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ పిలుపు**



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 14, (ప్రజా జ్యోతి)** నాణ్యమైన విద్యకు ప్రభుత్వ పాఠశాలలు నిలువెత్తు నిదర్శ నంగా నిలుస్తున్నాయి. బాసర ట్రిపుల్ ఐటీ (ఆర్జీయూకేటీ) ప్రవేశాల్లో ఆదిలాబాద్ జిల్లా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థు లు మరోసారి తమ ప్రతిభను చాటారు. ఈ విద్యా సంవత్స రానికి సంబంధించి జిల్లాకు చెందిన మొత్తం 65 మంది వి ద్యార్థులు ట్రిపుల్ ఐటీలో సీ ట్లు సాధించి జిల్లాకు గర్వకార ణంగా నిలిచారు.ట్రిపుల్ ఐటీ ప్రవేశాల మొదటి విడతలో 58 మంది, తాజాగా విడుదలై న రెండో విడతలో ఏడుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే చదు వుకున్న విద్యార్థులు ఈ ఘన త సాధించడం విశేషమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పేర్కొ న్నారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కలెక్టర్ అభినందిస్తూ, వారి విజ యానికి కృషి చేసిన ఉపాధ్యా యులు, తల్లిదండ్రులను ప్ర త్యేకంగా ప్రశంసించారు. కష్ట పడి చదివితే ప్రభుత్వ పాఠ శాలల నుంచే ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశాలు సాధించ వచ్చని, ఈ ఫలితాలు నిరూ పించాయని తెలిపారు.

**ప్రభుత్వ బడుల్లో మెరుగైన వసతులు**

ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని కలెక్టర్ తెలిపారు. సోమవారం (జూన్ 15) నుంచి పాఠశాలలు పునః ప్రారంభం కానున్న నేప థ్యంలో, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ బడులు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తున్నాయని పేర్కొన్నారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో అందు బాటులో ఉన్న సౌకర్యాలు**

విశాలమైన తరగతి గదులు, స్వచ్ఛమైన తాగునీరు, ఆధు నిక మరుగుదొడ్లు, డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు. పోష కాహారంతో కూడిన ఉచిత అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకం. విద్యార్థులందరికీ ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ. ఖాన్ అకాడ మీ, ఫిజిక్స్ వాలా వంటి వేది కల ద్వారా నాణ్యమైన డిజిట ల్ బోధన.ఉన్నత పాఠశాలల్లో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ (ఐఎఫ్పీలు) ద్వారా ఆధునిక సాంకేతిక బోధన. శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన ఉపా ధ్యాయులతో విద్యార్థి కేంద్రిత అభ్యాస వాతావరణం. ప్రభుత్వ పాఠశాలలు నేడు నాణ్య మైన విద్య, ఆధునిక సౌకర్యాలు, మెరుగైన ఫలితాలతో వి ద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దుతున్నాయని, ఈ అవకా శాన్ని తల్లిదండ్రులు సద్విని యోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# పల్లెల్లో ప్రైవేట్ విద్యాసంస్థల ...మాయాజాలం

## ఫీజుల దోపిడీపై ఏబీవీపీ నిఘా, కఠిన చర్యలు

## రెక్కల కష్టాన్ని నమ్ముకున్న తల్లిదండ్రులకు కార్పొరేట్ 'కలల' మోసం






**మామడ జూన్ 15 (ప్రజా జ్యోతి)** గ్రామీణ ప్రాంతాల్లో రెక్కాడితే గాని డొక్కాడని పేద, మధ్యతరగతి కుటుంబాల అమాయ కత్వాన్ని కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు పెట్టుబడిగా మార్చుకుంటు న్నాయి. పల్లెటూర్లలో ప్రభుత్వ బడుల్లో, కాలేజీల్లో చక్కగా చదువు కుంటూ, మంచి ప్రతిభ కనబ రుస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులను లక్ష్యంగా చేసుకుని విద్యా వ్యాపారులు మాయా జాలానికి తెరలేపారు. పట్టణాల్లో ఉండే రంగురంగుల ఎత్తైన బిల్డింగుల ఫొటోలు, ఏసీ రూములు, హైటెక్ వసతుల గ్రాఫిక్స్ చూపించి, పల్లెల్లో ఉండే తల్లిదండ్రులకు లేనిపోని అబద్ధపు వాగ్దానాలు చేస్తున్నారు. మీ పిల్లలు ఇక్కడ చదివితే ఐఏఎస్ అయిపోతారు, సాఫ్ట్వేర్ ఉద్యోగం వచ్చేస్తుంది" అంటూ మాయమాటలతో బ్రెయిన్ వాష్ చేస్తున్నారు. తమ పిల్లల భవిష్యత్తు బాగుంటుం దనే ఆశతో, అప్పుల ఊబిలోకి దిగు తున్న తల్లిదండ్రుల బలహీనతను ఈ విద్యాసంస్థలు దారుణంగా వాడుకుం టున్నాయి. ఫీజుల పేరిట నిలువు దోపిడీ.. చదువుల పేరుతో వ్యాపారం ఒక్కసారి అడ్మిషన్ దొరికిన తర్వాత అసలు రంగు బయటపడుతోంది.డొ. నేషన్లు, అడ్మిషన్ ఫీజులు, ట్యూషన్ ఫీజులు, ఏసీ ఫీజులు, పుస్తకాలు, యూనిఫారాలు, చివరకు రవాణా (బస్సు) ఖర్చుల పేరుతో సామాన్యుడు భరిం చలేనంత స్థాయిలో ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ, జీవోలను పక్కన బెట్టి అడ్డగోలుగా ఫీజులు పెంచు కుంటూ పోతున్నారు.మంచిగా చదు వుకునే పల్లెటూరి పిల్లలను తెచ్చి, కార్పొరేట్ ర్యాంకుల ఫ్యాక్టరీల్లో వేసి, మానసిక ఒత్తిడి పెంచుతున్నారు. చదువు సంస్కారం కోసం కాకుండా, కేవలం తమ విద్యాసంస్థల బ్రాండ్ వాల్యూ పెంచుకోవడానికి విద్యా ర్థులను వాడుకుంటున్నారు. ఫీజులు కట్టలేక సగం విద్యాసంవత్సరంలో ఇబ్బంది పడుతున్న కుటుంబాలెన్నో .

**చట్టం:**

ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపి డీని అరికట్టడానికి ప్రభుత్వం నిర్దేశం చిన ఫీజుల జీవోలను కచ్చితంగా అమలు చేయాలి. ప్రతీ స్కూల్, కాలేజ్ నోటీస్ బోర్డుపై ఫీజుల వివ రాలు బహిరంగంగా ఉంచాలి.

**తనిఖీలు , సీజ్:**

స్కూల్ యజమానులు విద్యార్థుల యొక్క యూనిఫామ్ లు, పుస్తకాల విషయంలో, పైతరకితికి వెళ్లే విద్యార్థుల బోనఫైల విషయంలో అధికంగా డబ్బులు వసూలు చేసినట్లయితే సదరు కాలేజీలను, బడులను తక్ష ణమే సీజ్ చేయాలి.

**పల్లెల్లో అవగాహన:**

ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఉన్న నాణ్యమైన వసతులు, ఉచిత విద్య గురించి పల్లె ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి.

**' తల్లిదండ్రులకు విజ్ఞప్తి..**

"రంగుల ప్రపంచాన్ని చూపించే పెద్ద పెద్ద బిల్డింగులను చూసి మోసపో కండి. చదువు రావాల్సింది బిల్డింగుల నుండి కాదు, పిల్లల శ్రమ, ఉపాధ్యా యుల బోధన నుండి. కార్పొరేట్ సంస్థల మాయమాటలు నమ్మి అప్పు లపాలు కావద్దు. మీ పిల్లల ప్రతిభపై నమ్మకం ఉంచండి. విద్య అనేది వ్యాపారం కాదు... అదొక పవిత్రమైన హక్కు. విద్యావ్యవస్థను వ్యాపారంగా నేడు పల్లెల్లో కనిపిస్తున్నాయి.ప్రభు త్వానికి, విద్యాశాఖ అధికారులకు బహిరంగ డిమాండ్లు:విద్యా వ్యాపార మాయాజాలాన్ని, అక్రమ వసూళ్లను అరికట్టడానికి ప్రభుత్వం, విద్యాశాఖ తక్షణమే రంగంలోకి దిగి చర్యలు తీసుకునే విధంగా చూడాలి.

**ప్రత్యేక నిఘా బృందాలు: ఏర్పాటు**

చేయాలి. పల్లెటూర్లలో తిరుగుతూ అడ్మిషన్ల పేరుతో మోసపూరిత ప్రచారాలు చేస్తున్న ప్రైవేట్ కాలేజీలు, స్కూళ్ల ఏజెంట్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.

**ఫీజుల నియంత్రణ**

అనుమతులు లేకుండా నడుపుతున్న నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసం స్థలపై విద్యాశాఖ అధికారులు ఆక స్మిక తనిఖీలు చేపట్టాలి. తప్పు రుజు మార్చి, పల్లె ప్రజల రక్తాన్ని పిండు తున్న కార్పొరేట్ శక్తులపై ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకోవాలని కొందరు విద్యావేత్తలు, మేధావులు , ఏబీవీపీ సంఘాలు అభిప్రాయపడుతున్నాయి.

# సింగరేణి అభివృద్ధికి కృషిచేద్దాం

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార

**శ్రీరాంపూర్ :** సింగరేణి సంస్థ సర్వతోముఖాభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార డైరెక్టర్లు, అధికారులకు పిలుపునిచ్చా రు. శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ గనిని ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సింగరేణి డైరెక్టర్లు, అధికారులతో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ దండే విఠల్, సింగరేణి సీఎండీ బుద్ధప్రకాశ్ జ్యోతి, కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు, డీసీపీ భాసర్‌తో కలిసి ఆయన హాజరయ్యారు. ఓపెన్ కాస్ట్‌ను సందర్శించి, రక్షణ పద్ధతులు, బొగ్గు నాణ్యత, ఉత్పత్తి ఉత్పాదకత, నిల్వ, రవాణా వంటి అంశాలతోపాటు, గ్రేడ్ 10, 11 బొగ్గు ఉత్పత్తి, నిల్వ ప్రదేశాలు, రికార్డులు పరిశీలించినట్లు వెల్లడించారు. కార్మికుల ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం అధునాతన వైద్య పరికరాలు, నూతన వైద్య విధానాల ద్వారా సేవలు అందించనున్నట్లు తెలిపారు. డైరెక్టర్లు గౌతమ్ పోట్రూ, ఎల్వీ సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, తిరుమల్‌రావు, బీ వెంకన్న, జీఎం శ్రీనివాస్, క్వాలిటీ మేనేజర్ వీరభద్రం, జీఎం సేఫ్టీ రఘుకుమార్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# సోంపల్లి ఇసుక ర్యాంపులో అక్రమ ఇసుక రవాణా.. లారీలను అడ్డుకున్న స్థానికులపై దాడి..?

**బూర్గంపహాడ్ :** బూర్గంపహాడ్ మండలం సోంపల్లి ఇసుక ర్యాంపు వద్ద అక్రమంగా ఇసుక రవాణా జరుగుతుందన్న సమాచారంతో గ్రామానికి చెందిన బీసీ కాలనీవాసులు లారీలను అడ్డుకున్న సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఈ ఇసుక ర్యాంపులో నిబంధనలకు విరుద్ధంగా జీరో వ్యాపారం జరుగుతుందని బీసీ కాలనీకి చెందిన కొందరు యువకులు, గ్రామస్థులు ర్యాంపులో శనివారం రాత్రి ఇసుక లారీలను నిలిపివేసే ప్రయత్నం చేయగా ఆ సమయంలో ర్యాంప్ నిర్వాహకులకు చెందిన కొందరు దాడి చేశారని.. ఈ విషయంపై మాట్లాడేందుకు గ్రామస్థులు ఆదివారం కూడా ర్యాంపు వద్దకు వెళ్లినట్లు తెలిసింది. ర్యాంపు వద్ద స్థానికులపై నిర్వాహకులు దాడిచేసిన విషయాన్ని పోలీసులకు సమాచారం ఇవ్వగా.. ఆదివారం బ్లూకోట్ కానిస్టేబుల్, హోంగార్డు విచారణకు వచ్చి విచారణ అనంతరం తిరిగి వెళుతుండగా ఇసుకలారీ పోలీసు ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిందని.. ఈ ప్రమాదంలో ఇద్దరు కానిస్టేబుళ్లకు గాయాలుకావడంతో భద్రాచలం ఆసుపత్రికి తరలించినట్లు అక్కడి స్థానికులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా ఇసుక ర్యాంపుల నిర్వాహకులు చేసేది అక్రమ వ్యాపారమైనా ఇలా ప్రశ్నించిన, అడ్డుకున్న వారిపై దాడులు చేయించడం ఏమిటని ప్రజలు మండిపడుతున్నారు.

**పోలీసులకే రక్షణ కరువైందా...?**

అసాంఘీక శక్తులను అణిచివేసే రక్షకభటులకే రక్షణ కరువైందా అనే అనుమానం తాజాగా బూర్గంపహాడ్ మండలం సోంపల్లి వద్ద జరిగిన సంఘటనతో రుజువైంది. సోంపల్లి ర్యాంపు వద్ద లారీలను స్థానికులు అడ్డుకుంటున్నారన్న సమాచారం రావడంతో బ్లూకోట్ కానిస్టేబుళ్లు అక్కడకు చేరుకుని సమస్యను పరిష్కరించి అక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటన చోటుచేసుకోకుండా సమర్థవంతంగా వ్యవహరించి తిరిగి వస్తుండగా లారీ వెనుక నుంచి పోలీసు వాహనాన్ని ఢీకొట్టడంతో వారు ప్రమాదానికి గురై భద్రాచలం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు స్థానికులు చెప్పడం వెనుక ఇసుక ర్యాంపు నిర్వాహకుల దాడులు ఏవిధంగా ఉన్నాయో తేటతెల్లమవుతోంది. బూర్గంపహాడ్ మండలంలో ఇలాంటి ఘటనలు ఇప్పటికే పలుమార్లు చోటుచేసుకున్నాయని ఇసుక అక్రమార్కులు ఆక్రమ రవాణా అడ్డుకునే, ప్రశ్నించే వారిపై దాడులకు దిగడం కొత్తకాదని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**సోంపల్లి ఘటనపై బూర్గంపహాడ్ ఎస్సై క్లారిటీ..**

బూర్గంపహాడ్ మండలం సోంపల్లి ఇసుక ర్యాంపు వద్ద స్థానికులు లారీలను అడ్డుకుం టున్నారని సమాచారం

# పాఠశాల భవనంలోకి ఎంపీడీవో కార్యాలయం

**మూడు బిల్డింగుల్లో 2 కార్యాలయానికి, అంగన్‌వాడీకి..**

**మరి పాఠశాల పరిస్థితేంటి..?**

**పెంచికల్‌పేట్ :** పెంచికల్‌పేట్ మండల కేంద్రంలోని ఎలపల్లి ప్ర భుత్వ ప్రాథమిక పాఠశాలకు మూడు భవనాలున్నాయి. రెండు భవనాల్లో పాఠశాల.., మరో భవనంలో అంగన్‌వాడీ కేంద్రం కొనసాగుతున్నది. పాఠశాలలో నుంచి 5వ తరగతి వరకు దాదాపు 45 మంది విద్యార్థులు చదువుకుంటుండగా, ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీ ప్రైమరీ విద్యార్థులు దాదాపు 25 మంది, ఒక టీచర్, ఆయా విధులు నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాలకు 40 ఏండ్ల చరిత్ర ఉన్నది. అయితే నాలుగు రో జుల క్రితం హుటాహుటినా ఎంపీడీవో కార్యాలయంగా మార్చారు. రెండు భవనాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఒక భవనంలో పంచాయతీ విభాగం ఎంపీడీవో, మరో భవనంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ విభాగం ఏపీవో కార్యకలాపాలు సాగిస్తున్నారు. రెండు విభాగాలు కలిసి దాదాపు 10 మంది సిబ్బంది తోపాటు, 12 మంది పంచాయతీ కార్యదర్శులు, 12 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు నిత్యం ప్రజా అవసరాలు, సమస్యలతో వచ్చే జనాలతో కార్యాలయం సందడితో నిండిపోతున్నది. ఇలా ఉండే ఈ ఆవరణలో పాఠశాల నిర్వహణ సాధ్యమవుతుందా..? అధికారులు భవన సమస్యలను తీర్చి అకడే సర్దుబాటు చేస్తారా..? లేక సంజీవనగర్ ప్రాథమిక పాఠశాలలోని గదులకు తరలిస్తారా..? అనే సందేహంలో పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ప్రధానోపాధ్యాయుడికి సమాచారం ఇవ్వకుండానే ఎంఈవో రమేశ్ బాబు పాఠశాలలోని సామగ్రిని పక భవనంలోని అంగన్‌వాడీ కేంద్రానికి తరలించి, మౌఖిక ఆదేశాలతో ఎంపీడీవో కార్యాలయాన్ని పాఠశాలలోకి అనుమతించారని పలువురు అంటున్నారు.

# ఒక్క కిలో బొగ్గు కూడా పక్కదారి పట్టే అవకాశం లేదు'

లోడింగ్ నుంచి డిస్పాచ్ వరకు ప్రతి దశ డిజిటల్ నిఘాలోనే

శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్ట్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఓపెన్ హౌస్ తనిఖీ

బొగ్గు ఉత్పత్తి నుంచి రవాణా వరకు అన్ని ప్రక్రియలపై ప్రత్యక్షంగా ఆరా

సింగరేణిలో పారదర్శక వ్యవస్థపై సంతృప్తి వ్యక్తం చేసిన ఉప ముఖ్యమంత్రి

జీపీఎస్ ట్రాకింగ్, జియో ఫెన్సింగ్, ఎస్ఏపీ ఆధారిత పకడ్బందీ పర్యవేక్షణ

బొగ్గు అక్రమ రవాణాకు తావులేదని స్పష్టం చేసిన సింగరేణి యాజమాన్యం

ఉప ముఖ్యమంత్రికి ఉత్పత్తి, రవాణా వ్యవస్థలపై సమగ్ర వివరాలు అందించిన సీఎండీ, డైరెక్టర్లు

**మంచిర్యాల, 14, జూన్ (ప్రజాజ్యోతి):** సింగరేణిలో బొగ్గు ఎలా తవ్వుతున్నారు? గనిలో నుంచి వెలికితీసిన బొగ్గు ఏ మార్గంలో విద్యుత్ కేంద్రాలకు చేరుతోంది? బొగ్గు ఉత్పత్తి, నిల్వ, రవాణా ప్రక్రియల్లో ఎలాంటి ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నారు? బొగ్గు రవాణాపై పకడ్బందీ నిఘా వ్యవస్థ ఎలా పనిచేస్తోంది? ఇటీవలి కాలంలో సింగరేణిపై ప్రతి పక్ష పార్టీలైన బి ఆర్ ఎస్ , బిజెపి లనుంచి వస్తున్న ఆరోపణలు, అనుమానాలకు సమాధానం చెప్పేలా ఈ ప్రశ్నలన్నింటికీ క్షేత్రస్థాయిలోనే ప్రత్యక్ష సమాధానాలు లభించాయి. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు శ్రీరాంపూర్ ఉపరితల గని ఆవరణలో మీడియా సమక్షంలో నిర్వహించిన ప్రత్యేక "ఓపెన్ హౌస్ ఇన్‌స్పెక్షన్" సందర్భంగా బొగ్గు ఉత్పత్తి నుంచి రవాణా వరకు జరిగే ప్రతి ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కలిసి కార్మికులు, మీడియా ప్రతినిధుల సమక్షంలో సింగరేణి సీఎండీ, డైరెక్టర్లు, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఉన్నతాధికారుల నుంచి వాస్తవ సమాచారాన్ని సేకరించారు. ఈ సందర్భంగా బొగ్గు ఉత్పత్తి, నిల్వ, రవాణా వ్యవస్థలు పూర్తిగా పారదర్శకంగా, ఆధునిక సాంకేతికత ఆధారంగా, పకడ్బందీ నిఘా వ్యవస్థ పర్యవేక్షణలో నిర్వహించబడుతున్నాయని వారు సంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ గుండెకాయగా పేరుగాంచిన సింగరేణి సంస్థపై రాజకీయ ప్రయోజనాల కోసం ఎవరైనా నిరాధార ఆరోపణలు చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తే సహించేది లేదని ఉప ముఖ్యమంత్రి హెచ్చరించారు. ఈ సందర్భంగా సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ మాట్లాడుతూ, థర్మల్ విద్యుత్ కేంద్రాలకు రవాణా చేసే బొగ్గు విషయంలో అత్యంత పకడ్బందీ నిఘా వ్యవస్థ అమలులో ఉందని వివరించారు. రైల్వే వ్యాగన్ల ద్వారా సరఫరా చేసే బొగ్గు లోడింగ్ సమయంలో ప్రతి వ్యాగన్‌లో ఎన్ని టన్నుల బొగ్గు లోడ్ అయిందనే వివరాలు డిజిటల్ వ్యవస్థలో నమోదు అవుతాయని తెలిపారు. అదే విధంగా రోడ్డు మార్గంలో రవాణా చేసే బొగ్గు వాహనాలు చెక్‌పోస్టుల వద్ద వాచ్‌మెన్లు, బూమ్ బారియర్ల పర్యవేక్షణలో వే బ్రిడ్జిల మీదుగా వెళ్లాల్సి ఉంటుందని చెప్పారు. ఈ ప్రక్రియలో వాహనం లోడ్ బరువు నమోదవడంతో పాటు మొత్తం లోడింగ్ ప్రక్రియ సీసీటీవీ కెమెరాల ద్వారా రికార్డు అవుతుందని వివరించారు. అనంతరం డిస్పాచ్ పాయింట్ల వద్ద కూడా వాహనాల బరువును మరోసారి తనిఖీ చేసి, సీసీటీవీ ఫుటేజీల ద్వారా లోడ్‌ను ధృవీకరిస్తామని తెలిపారు. ఒకవేళ లోడింగ్‌లో ఏవైనా వ్యత్యాసాలు లేదా అక్రమాలు గుర్తించినట్లయితే సంబంధిత రవాణా కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు నిబంధనల ప్రకారం జరిమానాలు విధిస్తామని అధికారులు స్పష్టం చేశారు. సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, బొగ్గు రవాణాలో పారదర్శకత, నిఘా వ్యవస్థల అమలులో సింగరేణి దేశంలోనే ఆదర్శ సంస్థగా నిలిచిందన్నారు. కోల్ ట్రాన్స్‌పోర్టేషన్‌లో అత్యుత్తమ పారదర్శకత ప్రమాణాలను పాటించినందుకు సింగరేణి జాతీయ



స్థాయిలో అవార్డులు కూడా అందుకుందని తెలిపారు. బొగ్గు లోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియలతో పాటు రవాణా మొత్తం వ్యవస్థపై జియో ట్రాకింగ్, జియో ఫెన్సింగ్ ఆధారిత ఆధునిక పర్యవేక్షణ కొనసాగుతోందని వివరించారు. వే బ్రిడ్జిల వద్ద నమోదు అయ్యే బరువు వివరాలు, వాహనాల కదలికలు, నిర్దేశిత మార్గాల అనుసరణ తదితర అంశాలు నిరంతరం పర్యవేక్షణలో ఉంటాయని చెప్పారు. ఈ బహుస్థాయి నిఘా వ్యవస్థ కారణంగా బొగ్గు రవాణాలో ఒక్క కిలో బొగ్గు కూడా తేడా వచ్చే అవకాశం లేదని స్పష్టం చేశారు. డైరెక్టర్ (పర్సనల్ అండ్ ఫైనాన్స్) గౌతమ్ పోట్రు మాట్లాడుతూ, కోల్ ఇండియా కంటే మరింత సమర్థవంతమైన, పటిష్టమైన ఎస్ఏపీ సాఫ్ట్‌వేర్ వ్యవస్థను సింగరేణిలో అమలు చేస్తున్నామని తెలిపారు. సంస్థ కార్యకలాపాల్లో పారదర్శకత, సామర్థ్యాన్ని మరింత పెంచే లక్ష్యంతో 2024లో అత్యాధునిక సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌ను అమల్లోకి తీసుకువచ్చామని వివరించారు. అనంతరం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, "ప్రతిపక్షాలు ప్రతిరోజూ చేస్తున్న ఆరోపణల్లో కనీసం ఒక్క శాతం అయినా వాస్తవం ఉందా? ఉంటే చెప్పండి, సరిదిద్దుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది" అని అధికారులను ప్రశ్నించారు. దీనికి స్పందించిన సింగరేణి చైర్మన్, డైరెక్టర్లు మరియు ఉన్నతాధికారులు ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు ఎలాంటి వాస్తవ ఆధారాలు లేవని స్పష్టం చేశారు. బొగ్గు ఉత్పత్తి, నిల్వ, రవాణా తదితర అన్ని ప్రక్రియలు పారదర్శకంగా, సాంకేతిక ఆధారిత నిఘా వ్యవస్థల పర్యవేక్షణలో జరుగుతున్నాయని వివరించారు. ఈడీ (కోల్ మూవ్‌మెంట్) మరియు చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న మాట్లాడుతూ, సింగరేణిలో బొగ్గు అక్రమ రవాణా, దొంగతనం లేదా ఇతర అక్రమ కార్యకలాపాలకు ఎలాంటి అవకాశం లేదని స్పష్టం చేశారు. బొగ్గు ఉత్పత్తి నుంచి రవాణా, డిస్పాచ్ వరకు ప్రతి దశను అత్యంత కట్టుదిట్టంగా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. విజిలెన్స్ విభాగానికి చెందిన ప్రత్యేక బృందాలు 24 గంటలూ డేగకన్నుతో నిఘా నిర్వహిస్తున్నాయని, ఆధునిక సాంకేతిక వ్యవస్థలు, సీసీటీవీ నెట్‌వర్క్‌లు, జియో ట్రాకింగ్ మరియు ఇతర పర్యవేక్షణ వ్యవస్థల సహాయంతో బొగ్గు కదలికలను నిరంతరం పరిశీలిస్తున్నామని వివరించారు. ఈ కారణంగానే బొగ్గు అక్రమ రవాణా లేదా దొంగతనం వంటి చర్యలకు ఆస్కారం లేకుండా సమర్థవంతమైన నిఘా వ్యవస్థ పనిచేస్తోందన్నారు .అంతకుముందు శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్, శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులో అమలవుతున్న ఆధునిక బొగ్గు ఉత్పత్తి సాంకేతికత గురించి వివరించారు. రోజువారీ ఉత్పత్తి లక్ష్యాలు, సాధించిన ఉత్పత్తి,



యంత్రాల పనితీరు తదితర వివరాలు ఎలా నమోదు అవుతున్నాయో, వాటిని డిజిటల్ వ్యవస్థల ద్వారా ఎలా పర్యవేక్షిస్తున్నారో సమగ్రంగా వివరించారు. బొగ్గు రవాణా వ్యవస్థపై వివరిస్తూ, రోడ్డు మరియు రైల్వే మార్గాల ద్వారా జరిగే బొగ్గు రవాణా పూర్తిగా జీపీఎస్ ట్రాకింగ్, జియో ఫెన్సింగ్ మరియు ఎస్ఏపీ ఆధారిత డిజిటల్ ఎంట్రీ వ్యవస్థల పర్యవేక్షణలో పారదర్శకంగా సాగుతుందని తెలిపారు. లోడింగ్ పాయింట్ నుంచి గమ్యస్థానం వరకు ప్రతి వాహనం కదలికను నిరంతరం ట్రాక్ చేస్తూ నిర్ణీత మార్గాలకే పరిమితం చేసే విధంగా వ్యవస్థ పనిచేస్తోందన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి అడిగిన ప్రశ్నకు సమాధానంగా, సింగరేణి అమలు చేస్తున్న కట్టుదిట్టమైన నిఘా వ్యవస్థ, జీపీఎస్ ట్రాకింగ్, జియో ఫెన్సింగ్ మరియు బహుస్థాయి పర్యవేక్షణ చర్యల కారణంగా ఒక్క కిలో బొగ్గు కూడా అక్రమంగా బయటకు వెళ్లే అవకాశం లేదని శ్రీనివాస్ స్పష్టం చేశారు. అనంతరం మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, సింగరేణి కార్మికుల నిబద్ధత, వారి శ్రమ, ఆత్మగౌరవం మరియు సంస్థ పారదర్శకతను ప్రశ్నించేలా కొందరు చేస్తున్న వ్యాఖ్యలు తనను తీవ్రంగా కలచివేశాయని అన్నారు. అందుకే వాస్తవ పరిస్థితులను ప్రజల ముందుంచేందుకు, మీడియా సమక్షంలో ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ఓపెన్ హౌస్ నిర్వహిస్తున్నామని తెలిపారు. "సింగరేణి కార్మికుల చెమటతో, కష్టంతో నిర్మితమైన ఈ సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఎవరూ వ్యవహరించకూడదు. రాజకీయ ప్రయోజనాల కోసం తెలంగాణ భవిష్యత్తుకు కీలకమైన, రాష్ట్రంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థపై నిరాధార ఆరోపణలు చేయడం సమంజసం కాదు" అని అన్నారు. సింగరేణిని అత్యంత పారదర్శకంగా నిర్వహించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేసిన ఉప ముఖ్యమంత్రి, "ఇది కేవలం ఒక సంస్థ కాదు; తెలంగాణ ప్రజల ఆస్తి. ఇందులోని వనరులు, సంపద, శక్తి అన్నీ ప్రజలకే చెందుతాయి" అని అన్నారు. సింగరేణి ఉద్యోగులు, కార్మికుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం సంపూర్ణంగా కట్టుబడి ఉందని పేర్కొంటూ, ఉద్యోగులకు రూ.1.25 కోట్ల ప్రమాద బీమా సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. అలాగే "రాజీవ్ సివిల్స్ అభయహస్తం" కార్యక్రమం ద్వారా సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, ఎమ్మెల్సీ దండే విఠల్, సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి, ఐఏఎస్, డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె. వెంకటేశ్వర్లు (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), గౌతమ్ పోట్రు, ఐఏఎస్ (పర్సనల్ అండ్ ఫైనాన్స్), ఎన్. తిరుమల్ రావు, ఈడీ (కోల్ మూవ్‌మెంట్) మరియు చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న, ఐఆర్‌టీఎస్, జీఎం (కో–ఆర్డినేషన్ అండ్ మార్కెటింగ్) టి. శ్రీనివాస్, శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్, బెల్లంపల్లి రీజియన్ క్వాలిటీ జనరల్ మేనేజర్ వీరభద్రం, బెల్లంపల్లి రీజియన్ జనరల్ మేనేజర్ (సేఫ్టీ) రఘుకుమార్, కనీస వేతనాల మండలి చైర్మన్ జనక్ ప్రసాద్‌తో పాటు సింగరేణి సంస్థకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.